بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
Qadian

www.akhbarbadr.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **10**
సంచిక : **50**
వార్షిక చందా 600/-రూ॥

**11 డిసంబర్ 2025 క్రీ, శ. 11 ఫతహ్ ఇఖా 1404 హి, శ.**
**19 జమాదిఉస్సాని 1447 హి,ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్‌కు ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయం సాధనాలను నమకూర్చు గాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## ఖుర్‌ఆన్ బోధనలు

فَبِمَا رَحۡمَۃٍ مِّنَ اللّٰہِ لِنۡتَ لَھُمۡ ۚ
وَلَوۡ کُنۡتَ فَظًّا غَلِیۡظَ الۡقَلۡبِ
لَانۡفَضُّوۡا مِنۡ حَوۡلِکَ ۖ

﴿سُوۡرَۃُ اٰلِ عِمۡرٰن:160﴾

**అనువాదం:** అల్లాహు విశేషాను గ్రహము వలన నీవు వారి పట్ల కనికరము చూపుతున్నావు. నీవు మొరటుగా, కఠినముగా ప్రవర్తించి యుండినచో వారు నీ చుట్టు యుండక దూరముగా పోయేవారు.

**(ఆలే ఇమ్రాన్:160)**

## ఇతరులు అర్థం చేసుకొను విధముగా మృదు స్వభావంతో సంభాషించవలెను.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

చెడును నిర్మూలించు నాల్గవ విలువ మంచి వ్యవహారము, మర్యాదగల ప్రవర్తన. ఇది ఉల్లాసమునకు, సంతోషమునకు మూలము. శిశువు మాటలాడునంత వరకు చేయు చేష్టలు ఈ ఉత్సాహము, ఉల్లాసమునకు నిదర్శనము. ఇది ఒక సహజ విలువ. ఈ విలువ సమయ స్ఫూర్తిగా బయట పడుతుంది. దీనినే అల్లాహ్ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెల్పినాడు:

ప్రజలకు మంచి మాటలను బోధించుము. ఒకజాతి మరొక జాతిని పరిహసించరాదు. బహుశా పరిహసించబడు జాతియే మంచిదై ఉండవచ్చును. స్త్రీలు ఇతర స్త్రీలను పరిహసించ రాదు. బహుశా పరిహసించబడు స్త్రీలే మంచివారై ఉండవచ్చును. నేరారోపణ చేయకుము. తమ వారిని చెడు పేర్లతో పిలువకూడదు. అనుమానస్పదమైన మాటలు మాటలాడకుము. గ్రుచ్చి గ్రుచ్చి లోపాలు తెలుసుకొనుటకు ప్రయత్నించకుము. ఒకరు మరోకరిని నింధించుకోకూడదు. రుజువులేని నిందారోపణలు ఇతరుపై చేయకుము. ప్రతి ఒక్క అవయవము ప్రశ్నించబడునని గుర్తుంచు కొనుడు. చెవులు, కన్నులు, మనస్సు ప్రతి ఒక్కటి ప్రశ్నించ బడును. **(ఇస్లాం తత్వజ్ఞానం, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పేజి 350)**

మరల ఇలా తెలిపారు: ఒకవేళ శత్రువు కఠినముగా వ్యవహారించినచో అందుకు భిన్నముగా కఠినముగా వ్యవహారించినా కూడ ఎలాంటి ప్రయోజనం లభించదు. ఎందుకనగా కఠినమైన పదాల ఉచ్చరణ వలన శుభములు దూరము చేయబడుతాయి.

**(మల్ఫూజాత్ సంపుటి 9, పేజి 273)**

మరల ఇలా తెలిపారు:

ఇతరులు అర్థం చేసుకొను విధముగా మృదు స్వభావం తో సంభాషించుటను, ఏ ఒక్క పదం తప్పిపోకుండా ఉన్నది ఉన్నట్లుగా వ్యక్తపర్చుటను, పదాలన్నింటిని ఉచ్చరించుటను సత్కారము అంటారు. భయంతో వాస్తవాన్ని దాచిపెట్టడం, మింగడంను అసభ్యత అంటారు. చాలా మంది మృదువుగా సంభాషిస్తూ ఒక్కసారిగా కోపోద్రికులు కావడాన్ని మనం అనేకసార్లు చేస్తుంటాము. ఇది సరైన విధానం కాదు. వాస్తవాన్ని పూర్తిగా తెలియ జేయుటకు ఒక నేర్పు అవసరం. ఇలాంటి విశిష్టతతో వాస్తవాన్ని వివరించగల వ్యక్తి చాలా ధైర్యవంతుడు. చాలా కోపగ్రస్తుడు కూడ అలాంటి వారి మాటలను వింటాడు. ఇలాంటి వారిని అల్లాహ్‌కూడ ఇష్టపడుతాడు. నిజం మాట్లాడేవారు ఎంత మృదువుగా మాట్లాడినా కూడ ప్రజలు అప్పుడు వారిని ఇష్టపడరనేది సత్యం. కాని తరువాత వారిని మంచివారని పొడుతూనే ఉంటారు.

**(మల్ఫూజాత్ సంపుటి 5, పేజి 225-226)**

> మృదు స్వభావంతో, సమయ స్ఫూర్తితో వ్యవహరిస్తూ సంభాషించుము. ఎందుకనగా ఒక వ్యక్తి ఈ విధముగా సంభాషించకుండా, ఆత్రుతకు, ఆవేశానికి, ఆగ్రహానికి గురైనచో అతడు ఇతరులకు ఏ మాత్రం నచ్చజెప్పలేడు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు గారు అన్నల్ అధ్యాయపు 126వ సూక్తి **ఉద్ఉ ఇలా సబీలి రబ్బిక బిల్ హిక్మతి వల్ మౌఇజతిల్ హసనతి వా జాదిల్ హుం బిల్లతి హీయ అహ్సను** ను విశ్లేషిస్తూ ఇస్లాం ప్రచార విధానమును నచ్చజెప్పుతూ ఇలా తెలిపారు:

వివేకము అనగా మృదుస్వభావమనే అర్థం కూడ ఒకటి వస్తుంది. మరల ఇలా తెలిపారు. మృదు స్వభావంతో, సమయ స్ఫూర్తితో వ్యవహరిస్తూ సంభాషించుము. ఎందుకనగా ఒక వ్యక్తి ఈ విధముగా సంభాషించకుండా, ఆత్రుతకు, ఆవేశానికి, ఆగ్రహానికి గురైనచో అతడు ఇతరులకు ఏ మాత్రం నచ్చజెప్పలేడు.

ప్రవక్తుత్వ భావజాల పరంగా చూసినచో దీని అర్థమేమనగా, దైవవాణి సహాయంతో ప్రజలను ధర్మము వైపు పిలువుము. ఖుర్‌ఆన్ కరీం ప్రవేశపెట్టిన ఆధారాలనే మీరు కూడ ప్రవేశపెట్టండి. అంతేగాని అర్థం పర్థం లేని మీ స్వయంకృత ఆధారాలను ప్రవేశపెట్టవద్దు. ఆo ఒకవేళ ఈ విధానమును ముసల్మానులు ఆచరించినచో యూదులను, క్రైస్తవులను ముసల్మానులుగా మార్చేవారు. మన ఆయుధం ఖుర్‌ఆన్ కరీంయే. దీనిని గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. **వా జాహిద్ హుం బిహీ** (అల్ ఫుర్ఖాన్: రుకూ 5) అనగా ఈ ఖుర్‌ఆన్ అనే ఖడ్గాన్ని తీసుకోని ప్రపంచంతో జిహాద్ చేయుటకు బయలుదేరుము. కాని బాధకరమైన విషయమేమనగా, నేడు ముసల్మానుల చేతిలో ప్రపంచపు ప్రతి ఆయుధం ఉన్నది కాని లేనిది ఏదైన ఉన్నచో అది ఈ (ఖుర్‌ఆన్) ఖడ్గం మాత్రమే. దీనినే చేత పట్టుకోని బయలుదేరమని ఆదేశించడమైనది.

**మాయువ్ను మినల్ జహాలి** ప్రకారంగా చూసినచో ఈ సూక్తి యొక్క అర్థమేమనగా, ఇతరులు అర్థం చేసుకునే విధముగా, తద్వారా వారి అపోహలు తొలిగిపోయే విధముగా మీరు సంభాషణలు జరుపండి. అనగా మూర్ఖత్వం నశించిపోయే విధముగా, ప్రత్యర్థి విషయాన్ని గ్రహించే విధముగా మాట్లాడవలెను. ఈ విషయంనే హదీస్‌లో ఇలా పేర్కొనడం జరిగింది.

**“అమరనా రసూలుల్లాహి సల్లల్లాహు అలైహి వ ఆలిహి వసల్లమ అన్ నుకల్లిమ న్నాస అలా ఖద్రి ఉఖూలిహిం ”**

(ఫిర్దోసుల్ అఖ్‌బార్ లిల్‌దీల్మి ఫసల అమర్ అమరనా)

అనగా ప్రజల అవగాహనకు అనుగుణముగా సంభాషించుము అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాకు ఆదేశించారు.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

❁ عَنۡ عَائِشَۃَ رَضِیَ اللّٰہُ عَنۡھَا
اَنَّ النَّبِیَّ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ
قَالَ : اِنَّ اللّٰہَ رَفِیۡقٌ یُحِبُّ الرِّفۡقَ ،
وَیُعۡطِیۡ عَلَی الرِّفۡقِ مَا لَا یُعۡطِیۡ عَلَی
الۡعُنۡفِ وَمَا لَا یُعۡطِیۡ عَلٰی مَا سِوَاہُ۔

■హజ్రత్ ఆయిషా సిద్దీఖా రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా మృదు స్వభావం కల్గినవాడు. మృదుత్వంను ఇష్టపడుతాడు. మృదుత్వానికి ఎంతైతే పుణ్యఫలమును అనుగ్రహిస్తాడో అంతగా కఠినస్వభావంకు అనుగ్రహించడు. మరే సత్కార్యము కూడ ఇంతకు మించిన పుణ్య ఫలము అనుగ్రహించబడదు.

❁ عَنۡ عَائِشَۃَ رَضِیَ اللّٰہُ عَنۡھَا
زَوۡجِ النَّبِیِّ صَلَّی اللّٰہُ عَلَیۡہِ وَسَلَّمَ
قَالَ : اِنَّ الرِّفۡقَ لَا یَکُوۡنُ فِیۡ شَیۡءٍ اِلَّا
زَانَہٗ وَلَا یُنۡزَعُ مِنۡ شَیۡءٍ اِلَّا شَانَہٗ۔

■ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవిత్రమైన సతీమణి హజ్రత్ ఆయిషా రజి ఇలా ఉల్లేఖించారు. ప్రవక్త (స) ఇలా తెలిపారు. ఏ వస్తువులోనైన ఎంత ఎక్కువగా మృదుత్వం, సున్నితత్వం ఉంటుందో ఆ వస్తువు అంతే సౌందర్య వంతముగా కనిపిస్తూ ఉంటుంది. ఎవరిలోనైతే అట్టి మృదుత్వంను, సున్నితత్వంను వేరు చేయబడుతుందో వారు అంతగా అందహీనముగా కనపిస్తుంటారు. అనగా మృదుత్వం, సున్నితత్వం లోనే సౌందర్యం ఉంటుంది.

**(ముస్లిం కితాబుల్ బిర్రు వస్సలతు బాబ్ ఫజలు (రఫీఖ్) (సేకరణ: హదీఖతు స్సాలిహీన్ రచయిత మలిక్ సైపుర్రహ్మాన్ సాహెబ్ హదీస్: 805-806)**

❁ ❁ ❁


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

మక్కా యుద్ధానికి చెందిన ప్రస్తావన కొనసాగుతుంది. యుద్ధానికి బయలు దేరడానికి ముందు ఒక ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. అదేమనగా ఒక అనుచరుడు తన అజ్ఞానంతో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణం గూర్చి మక్కా వారికి తెలియజేయుటకు ప్రయత్నించాడు. కాని అల్లాహ్ తాలా ప్రవక్త (స)కు అట్టి విషయాన్ని గూర్చి తెలియజేశాడు. అలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వ్యూహం గురించి అవిశ్వాసులకు తెలియకుండా ఉండిపోయింది.

మరోవైపు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమోదయోగ్యమైన దుఆల వలన అల్లాహ్ తాలా ఈ లేఖను గూర్చి ప్రవక్త (స) కు సమాచారంను అందించాడు. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజిను పిలిపించారు. హజ్రత్ అలీ రజి స్వయముగా ఈ ఘటనను గూర్చి ఈ విధముగా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను మరియు అబూ మర్సద ఘనవి మరియు జుబైర్ లను పంపించారు.

ఒక బలహీన విశ్వాసం గల అనుచరుడు మక్కా వారికి ఒక లేఖను ఇలా వ్రాసాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 10వేల మంది సైన్యంతో బయలు దేరుతున్నారు. ప్రవక్త (స) ఎక్కడికి బయలు దేరుతున్నారనే విషయం నాకు ఖచ్చితముగా తెలియదు. కాని నా అంచనా ప్రకారం వారు మక్కావైపు వస్తున్నట్లుగా అనిపిస్తుంది. మక్కాలో నాకు చెందిన కొందరు బంధుమిత్రులు ఉన్నారు. ఈ కష్ట కాలంలో మీరు వారికి సహాయం చేస్తారని, వారికి ఎలాంటి కష్టం రాకుండా చూస్తారని నేను భావిస్తున్నాను. ఈ లేఖ ఇంకా మక్కాకు చేరుకోక ముందే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉదయం వేళ హజ్రత్ అలీ రజిను పిలిపించారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుడచారులను పట్టుకోవడం కోసం ఒక అశ్వధళ బృంధాన్ని ముస్లిం సైన్యం కంటే ముందే పంపించారు. బనూ ఖుజాఅ తెగ వారు కూడ దారి వెంట ఎవ్వరిని వెళ్ళకుండ అడ్డుకునేవారు. ఇతర తెగల వారు కూడ అడ్డుకునేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపిన బృంధం హవాజిన్‌కు చెందిన ఒక గుడచారిని పట్టుకొని తీసుకవచ్చింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని ప్రశ్నించగా హవాజిన్ ప్రజలు ముసల్మానులకు వ్యతిరేకముగా కార్యకలపాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వర్గపు శుభవార్తను అందించారు. వారు అత్యంత వైభవంతమైన అనుచరులలో లెక్కింపబడేవారు. వారి ఇస్లామీయ జీవితం చాలా గొప్పగా సాగింది. మృతి చెందడానికి మూడు రోజుల ముందే వారే స్వయముగా తమ సమాధిని త్రవ్వుకున్నారు. మృతి చెందే సమయం సమీపించినప్పుడు నా గురించి ఏడ్వకూడదు, నేను ఇస్లాంను స్వీకరించిన తరువాత నుండి నేను ఎలాంటి పాపము చేయలేదు అని చెప్పారు.

రాత్రి వేళ తమ నగర చుట్టు ప్రక్కల కాపాల నిర్వహిస్తూ తిరుగుతూ ఉండేవారు. ఈ క్రమంలోనే ఒక రాత్రి అబూ సుఫ్యాన్ మరియు మక్కాకు చెందిన ఇతర నాయకులు హకీం బిన్ హిజామ్ మరియు బుద్దైల బిన్ వర్ఖాలు కలిసి కాపలా కోసం తిరుగుతున్నారు. వారు సైన్యాన్ని, గుడరాలను, మంటలను చూశారు. అవి అరఫాత్‌కు చెందిన మంటల వలె కనిపించసాగాయి. కావున వారు పరస్పరం అంచనా వేసుకోసాగారు. వీరు బహుశా బనూ కాఅబ్ అనగా ఖుజాఅ తెగవారై ఉండవచ్చును. వారికి సమీపంలో రక్తపాతం సృష్టించిన యుద్ధం గుర్తుకు వచ్చింది.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 20 జూన్ 2025, ( 20 ఎహ్‌సాన్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

మక్కా యుద్ధానికి చెందిన ప్రస్తావన కొనసాగుతుంది. యుద్ధానికి బయలు దేరడానికి ముందు ఒక ఘటన చోటు చేసుకున్నట్లు తెలుస్తుంది. అదేమనగా ఒక అనుచరుడు తన అజ్ఞానంతో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణం గూర్చి మక్కా వారికి తెలియజేయుటకు ప్రయత్నించాడు. కాని అల్లాహ్ తాలా ప్రవక్త (స)కు అట్టి విషయాన్ని గూర్చి తెలియజేశాడు. అలా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వ్యూహం గురించి అవిశ్వాసులకు తెలియకుండా ఉండిపోయింది.

ఆ ఘటనకు చెందిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. మక్కాకు బయలుదేరుటకు తగిన ఏర్పాట్లు మదీనాలో ప్రారంభించగా మదీనాలో ఉన్నటు వంటి హజ్రత్ హాతిబ్ బిన్ అబీ బల్తాఅ రజి అనే పేరుగల ఒక బద్రీ అనుచరుడు ఖురైష్‌లకు ఒక లేఖను వ్రాసారు. ఆ లేఖలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీ వైపు రావడానికి ఏర్పాట్లు చేస్తున్నారు అని వ్రాసారు. వారు ఆ లేఖను ముజైనా తెగకు చెందిన కనూద్ లేదా సారా అనే పేరు గల ఒక మహిళకు అప్పగించారు. ఈ మహిళ బనూ అబ్దుల్ ముత్తలిబ్‌కు చెందిన ఒక వ్యక్తి బానిసరాలు. ఆ లేఖను మక్కా వారి వరకు చేరవేయడం కోసం వారు ఆ మహిళకు వేతనంను కూడ నిర్ణయించారు. అంతేగాకా సాధ్యమైనంత వరకు ఈ లేఖను రహస్యముగానే దాచిపెట్టాలని, సాధారణ మార్గంలో కాపాల ఉన్నందున ఆయా మార్గాల ద్వారా వెళ్ళకూడదని కూడ చెప్పారు. ఆ మహిళ ఆ లేఖను నెత్తిపై దాచుకున్నది. ఆపై వెంట్రుకలతో జడ అల్లుకున్నది. అలా ఆమే ఆ లేఖను తీసుకోని బయలుదేరింది. ఆ లేఖలో ఇలా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీ వైపు రాత్రిని పోలినటు వంటి గొప్ప సైన్యాన్ని తమ వెంటతీసుకోని వస్తున్నారు. అనగా చాలా పెద్ద సైన్యాన్ని, వరదలాగా వేగంగా ప్రవహించే సైన్యాన్ని తీసుకోని వస్తున్నారు. నేను అల్లాహ్ ప్రమాణంగా తెల్పుచున్నాను. ఒకవేల వారు ఒక్కరే మీ వైపు బయలు దేరినా కూడ మీకు వ్యతిరేకముగా అల్లాహ్ వారికి తప్పక సహాయంను అందించును. ఆ అల్లాహ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన తన వాగ్దానంలను అతడు తప్పకుండా నెరవేర్చును. కావున మీరు మీ ఏర్పాట్లు చేసుకోండి.

మరొక కథనములో ఇలా గలదు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యాన్ని తీసుకోని మీ వైపు గాని, మరొక వైపు గాని బయలు దేరుటకు సిద్ధముగా ఉన్నారు. ఎక్కడికి అని ఖచ్చితముగా చెప్పలేను. మొత్తానికి మీరు మీ పూర్తి స్థాయి ఏర్పాట్లను చేసుకోండి. ఈ సమాచారం ద్వారా మీపై నా ఉపకారం ఒకటి ఉండాలని నేను ఆశిస్తున్నాను. **(సీరతున్నబవియ్యతు, బ రివాయతు ఇమాం బుఖారి, దక్తూరే రియాజ్ హాషిం హాది. పేజి 136, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఫతహుల్ బారి, సంపుటి 7, పేజి 663, కితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వతుల్ ఫతహ్ హదీస్ 4274 ఖదీమి కుతుబ్ ఖాన ఆమార్ బాఘ్ కరాచి)(సీరతుల్ హలబియ్య సంపుటి 3, పేజి 109, షామిలా దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)( అర్రోజల్ అనఫ్ జికరుల్ అస్‌బాబుల్ వాజబతుల్ మసీర్ ... సంపుటి 4, పేజీ 150-151, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఘజ్వాతున్నబి (స) అలా బిన్ బుర్హానొద్దీన్ హల్బీ పేజి 549, దారుల్ ఇషాఅత్ కరాచి)**

మరొక కథనము ప్రకారం వారు ఈ లేఖను సఫ్వాన్ బిన్ ఉమయ్య, సుహైల్ బిన్ అమర్ మరియు ఇక్రమా బిన్ అబూజహల్ వైపు పంపినట్లు వ్రాయబడింది. **(ఇమ్తాఅల్ అస్మా ఘజ్వతుల్ ఫతహ్ ఖైబర్ హాతిబ్ సంపుటి 1, పేజి 352, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

మరోవైపు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమోదయోగ్యమైన దుఆల వలన అల్లాహ్ తాలా ఈ లేఖను గూర్చి ప్రవక్త (స) కు సమాచారంను అందించాడు. కావున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అలీ రజిను పిలిపించారు. హజ్రత్ అలీ రజి స్వయముగా ఈ ఘటనను గూర్చి ఈ విధముగా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను మరియు అబూ మర్సద ఘనవి మరియు జుబైర్ లను పంపించారు. మేము అందరం గుర్రాలపై బయలు దేరాము. ప్రవక్త (స) ఇలా ఆదేశించారు. మీరు బయలుదేరండి. రోజాయే ఖాఖ్ అనే ఒక ప్రదేశం ఉన్నది. మీరు అక్కడికి చేరుకోండి. ఇది మదీనా మరియు మక్కాల మధ్యలో ఉన్నటువంటి ఒక ప్రదేశం. అక్కడ అన్యారాధులతో ఒక మహిళ ఉంటుంది. ఆమే వద్ద హాతిబ్ బిన్ అబీ బల్తా అన్యారాధులకు వ్రాసిన ఒక లేఖ ఉన్నది. (దానిని తీసుకరండి). కావున మేము దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా ఆ ప్రదేశంలో ఆ మహిళను చుట్టుముట్టాము. ఆమే ఒక ఒంటెపై ప్రయాణిస్తున్నది. లేఖను ఇవ్వమని మేము ఆమెను అడిగాము. నా వద్ద ఎలాంటి

లేఖ లేదని ఆమే సమాధానం ఇచ్చింది. మేము ఆ ఒంటెను కూర్చోబెట్టాము. మొత్తం వెతికాము. కాని మాకు ఎలాంటి లేఖ కనిపించలేదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబద్ధం చెప్పడు. కావున ఆ లేఖ ఎక్కడ ఉన్నదో మర్యాదగా తీసి ఇవ్వుము లేనిచో నిన్ను వివస్రను చేసి నీ శరీరాన్ని కూడ వెతుకుతాము అని అన్నాము. అప్పుడు ఆమే మా కఠినత్వంను చూసి తన నడుము వైపు వ్రంగినది. తన నడుముకున్న దుప్పటిని తీసి, ఆ తరువాత ఆ లేఖను తీసి ఇచ్చింది. బుఖారికి చెందిన మరొక కథనములో ఆమే తన తలపై ఉన్నటు జడలో నుండి తీసి ఇచ్చినది అని గలదు. (రెండు కథనాలు ఉన్నాయి) మేము ఆ మహిళను తీసుకోని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకున్నాము. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. ఓ దైవ ప్రవక్తా సల్లల్లాహు అలైహి వసల్లం! అతడు అనగా ఆ లేఖను వ్రాసిన హాతిబ్ అనే అనుచరుడు అల్లాహ్ మరియు అతని ప్రవక్త మరియు విశ్వాసుల విషయంలో మోసం చేశాడు. కావున మీరు అనుమతించినచో నేను అతని తల నరికివేస్తాను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హాతిబ్‌ను ఇలా చేయాలని నీకు ఎందుకు అనిపించింది? అనగా ఈ లేఖను ఎందుకు వ్రాసావు? అని అడిగారు. అందుకు హాతిబ్ రజి ఇలా విన్నవించుకున్నారు. అల్లాహ్ ప్రమాణం! నాకు ఏమైంది. నేను అల్లాహ్ మరియు అతని ప్రవక్తను విశ్వసించువారిలో లేనా? అనగా నేను విశ్వసులలో ఒకరిని. నేను ద్రోహిని కాదు అని అర్థం. మరల ఇలా విన్నవించుకున్నారు. అందుకు గల కారణమేమనగా ఖురైష్‌లపై నా ఉపకారం ఉండాలని నేను ఆశించాను. తద్వారా అల్లాహ్ నా భార్య పిల్లలు మరియు ఆస్థులను కాపాడుతాడని భావించాను. మక్కా వాసులతో బంధుత్వం లేని ఏ ఒక్కరు కూడ మీ అనుచరులలో లేరు. వారి ద్వారా అల్లాహ్ తాలా వీరి భార్య పిల్లలను, ఆస్థులను కాపాడుతున్నాడు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. అతడు నిజమే పలికాడు. కావున మీరు కూడ అతని విషయంలో మంచిని కాకుండా మరేమి మాట్లాడకూడదు. అతడు సత్యమే పలికాడు. నిజాయితి పరుడు. అమాయకత్వంతో అలా చేసి ఉండవచ్చును. ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉమర్ రజితో ఇతడు బదర్ యుద్ధంలో పాల్గొనలేదా? అని అడిగారు. ఆపై ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇలా అన్నారు. నిశ్చయముగా అల్లాహ్ బదర్ వీరులను చూశాడు. మీరు ఏమైనా చేసుకోండి, మీకు స్వర్గం ప్రాప్తిస్తుంది అని అన్నాడు. లేదా నేను మిమ్ములను క్షమించి వేశాను అని అన్నాడు. అందుకు హజ్రత్ ఉమర్ అజి కన్నులలో నుండి కన్నీరు కారసాగాయి. కావున ఇలా అన్నారు. అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స)లకే బాగా తెలుసు.

**(సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, హదీస్ 3938. కథనము 3007)(ఉమ్దతుల్ ఖారి సంపుటి 7, పేజి 137, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఫ్రాంగ్ సీరత్ పేజి 136, జవార్ అకాడమీ కరాచి)**

ఈ ఘటనను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి చారిత్రక గ్రంథాలను ఆధారం చేసుకోని ఇలా పేర్కొన్నారు. “ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఒక అనుచరుడు తన బంధువు మిత్రులకు, ముసల్మానులు మక్కాపై దాడి చేయబోతున్నారని రహస్యముగా తెలియజేయాలనుకున్నాడు. ఇందుకు కారణం అతడు తన బంధువుల పట్ల సత్రువర్తనతో వ్యవహరించాలనే సానుభూతితో ఇలా చేశాడు. కాని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు దైవవాణి ద్వార ఈ విషయం గురించి తెలిసింది. ప్రవక్త (స) హజ్రత్ అలీ రజిను మరియు కొంత అనుచరులను పంపుతూ, ఫలాన ప్రదేశంలో ఒక మహిళ ఉంటుంది. ఆమే వద్ద నుండి లేఖను తీసుకరమ్ముఅని ఆదేశించారు. వారు ఆ ప్రదేశానికి చేరుకోని ఆ మహిళను ఆ లేఖను ఇవ్వమని కోరగా ఆమే లేదని నిరాకరించింది. కొందరు అనుచరులు బహుశా దైవప్రవక్త (స) పొరపాటు పడి ఉండవచ్చునని అన్నారు. కాని హజ్రత్ అలీ రజి మాత్రం లేదు. ప్రవక్త (స) వారి మాట ఎప్పుడు అబద్ధం కాదు అని అన్నారు. ” ఇది విశ్వాసం అంటే “ ఎప్పటి వరకైతే ఆ మహిళ నుండి లేఖను సేకరించడం జరుగదో అప్పటి వరకు ఇక్కడి నుండి కదిలేది లేదు అని అన్నారు. ఆ తరువాత వారు ఆ మహిళను హెచ్చరించారు. అప్పుడు ఆమే ఆ లేఖను తీసి ఇచ్చింది. ” **(ఖుత్బాతే మహ్‌మూద్, సంపుటి 4, పేజి 182-183)**

మరొకచోట హుజూర్ రజి గారు ఈ ఘటనను గూర్చి వివరముగా పేర్కొన్నారు. ఇలా తెలిపారు. “ఒక బలహీన విశ్వాసం గల అనుచరుడు మక్కా వారికి ఒక లేఖను ఇలా వ్రాసాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం 10వేల మంది సైన్యంతో బయలు దేరుతున్నారు. ప్రవక్త (స) ఎక్కడికి బయలు దేరుతున్నారనే విషయం నాకు ఖచ్చితముగా తెలియదు. కాని నా అంచనా ప్రకారం వారు మక్కావైపు వస్తున్నట్లుగా అనిపిస్తుంది. మక్కాలో నాకు చెందిన కొందరు బంధుమిత్రువులు ఉన్నారు. ఈ కష్ట కాలంలో మీరు వారికి సహాయం చేస్తారని, వారికి ఎలాంటి కష్టం రాకుండా చూస్తారని నేను భావిస్తున్నాను. ఈ లేఖ ఇంకా మక్కాకు చేరుకోక ముందే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉదయం వేళ హజ్రత్ అలీ రజిను పిలిపించారు. ఆపై ఇలా అన్నారు. నీవు ఫలాన ప్రాంతానికి వెళ్ళుము. అక్కడ ఒంటెపై ప్రయాణిస్తున్న ఒక మహిళ నీకు కనిపిస్తుంది. ఆమే వద్ద ఒక లేఖ ఉన్నది. ఆ లేఖను ఆమే మక్కా వారి వద్దకు తీసుకవెళ్ళుచున్నది. నీవు ఆ లేఖను ఆ మహిళ నుండి తీసుకొని, వెంటనే నా వద్దకు తీసుకురా. వారు బయలు దేరుతుండగా “చూడు! ఆమే ఒక మహిళ. కావున ఆమే పట్ల కఠినమగా వ్యవహరించకూడదు” అని ప్రవక్త (స) అన్నారు. ముందే కఠినముగా వ్యవహరించ కూడదు. “ అడిగి చూడుము. నీ వద్ద లేఖ ఉన్నదని పదే పదే అడిగి చూడుము. అయినా కూడ ఆమే వినకున్నచో, బ్రతిమాలిన, బుజ్జగించిన పని కానిచో, ” ఇది చాలా పెద్ద వ్యవహారం కాబట్టి “ ఆ తరువాత కఠినత్వంను చూపించుము. ఒకవేళ హత్యచేయవలసి వచ్చినా హత్య చేయుము. కాని ఆ లేఖను చేరనియ్యకూడదు. ” ఆ లేఖను అడ్డుకోవడం చాలా ముఖ్యం. “ కావున హజ్రత్ అలీ రజి అక్కడికి చేరుకున్నారు. ఆ మహిళ అక్కడే ఉన్నది. ఆమే ఏడ్వసాగింది. నేను ద్రోహం చేయడం లేదు, మోసం చేయడం లేదు అని ప్రమాణాలు చేసింది. కావలంటే వెతికి చూసుకో అని కూడ అన్నది. అందువలన వారు రజి ఆమే సాగ్రిని, జేబులను వెతికారు. కాని ఆ లేఖ మాత్రం దొరకలేదు. కొందరు అనుచరులు బహుశా ఆమే వద్ద లేఖ లేదు కావచ్చును అని అన్నారు. కాని హజ్రత్ అలీ రజికు ఉత్సాహం వచ్చింది. వారు రజి ” హజ్రత్ అలీ రజి “ ఇలా అన్నారు. మీరు మౌనంగా ఉండండి. ఎంతో ఉద్రేకంతో అన్నారు. దేవుని ప్రమాణం! ప్రవక్త (స) ఎన్నడు అబద్ధమాడరు. ఆపై ఆ మహిళతో ఇలా అన్నారు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ వద్ద లేఖ ఉన్నదని చెప్పారు. దేవుని ప్రమాణం! నేను అబద్ధం ఆడడం లేదు. ఆపై వారు తన ఖడ్గాన్ని తీసి ఇలా అన్నారు. మంచిగా ఆ లేఖను తీసి ఇవ్వుము. లేనిచో ఒకవేళ నిన్ను వివస్రను చేసి వెతకవలసి వచ్చినా కూడ వెతుకుతాను. ఎందుకంటే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సత్యం పలికారు. నీవే అబద్ధం ఆడుతున్నావు . అందుకు ఆ మహిళ భయపడింది. ఆమేను వివస్రను చేస్తామని బెదిరించినప్పుడు ఆమే వెంటనే తన జడలోనుండి ఆ లేఖను తీసి వారికి అప్పగించింది. **(సీరే రుహాని (7) అన్వారుల్ ఉలూమ్, సంపుటి 24, పేజి 262-263)** అనగా తల వెంట్రుకలలో దాచుకున్నది.

మొత్తానికి ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రయాణం ప్రారంభించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలుదేరు అంశంను గూర్చి ఈ విధముగా లిఖించబడింది. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ రుహ్మి బిన్ హుస్లైన్ ఘఫ్ఫారి రజిను మదీనాలో తమ ప్రతినిధిగా నియమించారు. ఇబ్నే ఇస్‌హాఖ్ ప్రకారం ప్రవక్త (స) ముహాజిర్లు మరియు అన్సార్లు మరియు అరబ్‌కు చెందిన ఇతర బృంధాలతో కలిసి రమజాన్ మాసపు 10 రోజులు గడిచిన తరువాత బయలుదేరినట్లు గలదు. కాని మస్నద్ అహ్మద్‌కు చెందిన కథనము ప్రకారం ప్రవక్త (స) రమజాన్ మాసపు 2 రోజులు గడిచిన తరువాత బయలుదేరినట్లు గలదు. బుఖారి విశ్లేషకులు అల్లామా ఇబ్నే హజర్ కూడ రమజాన్ మాసపు 2వ రోజు కథనమునే సరైనదిగా పేర్కొన్నారు. మొత్తానికి ఈ ప్రమాణంలో కొందరు గుర్రాలపై, మరికొందరు ఒంటెలపై ప్రయాణించారు. **( ఫతహుల్ బారి, సంపుటి 8, పేజి 4 ఖదీమి కుతుబ్ ఖాన ఆరామ్ భాఘ్ కరాచి)(సుబూలుల్ హుదా సంపుటి 5, పేజి 212, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)( సీరత్ ఇబ్నే ఇస్‌హాఖ్ పేజి 670, అల్ మక్తబతుల్ అసరియ్యా బీరూట్)**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నాయకత్వంలో మదీనా నుండి సైన్యం బయలుదేరినప్పుడు ఆ సైన్యంలో సుమారు 7వేల4వందల మంది సైనికులు ఉన్నారు. ఈ సైన్యంలో అనేక తెగలతో పాటు బనూ అసద్ మరియు బనూ సులైమ్‌లు మొ॥ వారు పాల్గొనడం వలన సైన్యం సంఖ్య పెరుగుతూ పోయింది. చివరికి మక్కా మార్గంలో ప్రయాణించగా, ప్రయాణించగా ఈ సైన్యం 10వేల సంఖ్య వరకు చేరుకున్నది. ప్రవక్త (స) జుల్ హులైఫాకు ముందు ఉన్నటు వంటి ఎత్తైన బైదాఅ అనే ప్రాంతంలోని సుల్‌సుల్ ప్రాంతానికి చేరుకున్న తరువాత ప్రవక్త (స) హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజికు 200ల మంది సైనికులను ఇచ్చి ముందుకు పంపించారు.

కొన్ని గ్రంథాలలో ఈ సైన్యం సంఖ్య 12వేలుగా పేర్కొనడం జరిగింది. కాని ఎక్కువ కథనాలలో మాత్రం ఈ సంఖ్య 10వేలు అని మాత్రమే పేర్కొనడం జరిగింది. కావున ఈ సంఖ్యయే సరైనదనిచెప్పవచ్చును. **(సీరతుల్ హలబియా సంపుటి 3, పేజి 110, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఫతహ్ మక్కా బాష్మీల్ పేజి 145-146, నఫీస్ అకాడమీ కరాచి)(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పేజి 102, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఫ్రాంగ్ సీరత్ పేజి 174, జవార్ అకాడమీ కరాచి)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఘటనను గూర్చి ఇలా పేర్కొన్నారు. “ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆ రోజునే నాలువైపులలో ఉన్నటు వంటి ముసల్మాను తెగల వైపు రాయబారులను పంపించారు. ముసల్మాను తెగలు సిద్ధమై, మక్కా వైపు ప్రయాణం చేస్తూ మార్గమధ్యలో కలుస్తాయనే సమాచారం లభించగానే ప్రవక్త (స) మదీనా ప్రజలకు ఆయుధాలను ధరించండి అని ఆదేశించారు. జనవరి 630వ సం॥ మొదటి తేదిన అనగా హిజ్రి 8వ సం॥ రమజాన్ మాసపు 10వ రోజున ఈ సైన్యం మదీనా నుండి బయలుదేరింది. మార్గమధ్యలో నలువైపుల నుండి ముసల్మాను తెగలవారు కూడ వచ్చి సైన్యంలో కలిసిపోయారు. ” హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి రమజాన్ మాసపు 10వ రోజు అనే పేర్కొన్నారు. “ కొన్ని రోజుల దూరం ప్రయాణించిన తరువాత ఈ సైన్యం ఫారాన్ అడవులలోకి ప్రవేశించినప్పుడు ఈ సైన్యపు సంఖ్య సులైమాన్ ప్రవక్త భవిష్యవాణి చేసినట్లుగా 10వేలకు చేరుకున్నది. ” **(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 337) (కితాబుల్ తఫీఖాతుల్ ఇల్హామిమా పేజి 40, అల్ మోఅస్ససతుల్ అరబియ్యతు దరసాత్)**

ఈ ప్రయాణంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు పవిత్ర సతీమణులలో హజ్రత్ ఉమ్మే సల్మా రజి కూడ ఉన్నారు. కొన్ని కథనాల ప్రకారం విశ్వాసుల తల్లి హజ్రత్ మైమూన రజి కూడ ఉన్నారని గలదు. **(మఖాలాతే సీరత్**

**డాక్టర్ ముహమ్మద్ యాసీన్ మజ్హర్ సిద్ధీఖీ సంపుటి 3, పేజి 259)(కితాబుల్ ముఘాజి, వఖ్ది సంపుటి 2, పేజి 289, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

బుఖారికి చెందిన మరొక కథనములో ప్రవక్త (స)తో పాటు రాజకుమారి హ(జ్రత్ ఫాతిమా రజి కూడ ఉన్నట్లుగా పేర్కొనడం జరిగింది. **(బుఖారి కితాబుస్సలాతు బాబ్ సల్వాతు ఫీ షౌబిల్ వాహిద్ ముల్తహఫాబ హదీస్ 357)**

ఈ ప్రయాణం రమజాన్ మాసంలో జరిగింది. కథనాల ద్వారా తెలియున దేమనగా, ప్రయాణపు ప్రారంభపు కొన్ని రోజులు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపవాసాలు ఉన్నారు. ఆ తరువాత నుండి ఉపవాసం లేరు. వాస్తవానికి ఇతర అనుచరులు ఉపవాసం ఉండడానికి ప్రయత్నించగా ప్రవక్త (స) ఉండకూడదని సూచించారు. బుఖారిలో హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఉల్లేఖనం ఇలా గలదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రమజాన్ మాసంలో ఫతహ్ మక్కా యుద్ధం కోసం బయలు దేరినారు. ఆ సమయంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపవాసం ఉన్నారు. కాని ప్రవక్త (స) ఖుదైద్ మరియు ఉస్ఫాన్‌ల మధ్యలో మక్కాకు 42 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి కదీద చెలిమ వరకు చేరుకున్న తరువాత ప్రవక్త ఉపవాసాలను వీడినారు. ఆ తరువాత ప్రవక్త ఉపవాసాలను పాటించలేదు. అలా రమజాన్ మాసం గడిచిపోయింది. **(బుఖారి కితాబుల్ ముఘాజి, బాభ్ ఘజ్వతుల్ ఫతహ ఫీ రమజాన్ హదీస్ 4275)(షరఅ జర్కాని అలల్ మవాహిబ్ లిల్‌దునియా సంపుటి 3, పేజి 332, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

బుఖారిలో ఈ కథనము గలదు. బుఖారికి చెందిన మరొక కథనములో హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రమజాన్ మాసంలో మదీనా నుండి బయలుదేరినారు. ప్రవక్త (స)తో పాటు 10వేల మందితో కూడిన సైన్యం ఉన్నది. ఈ ఘటన ప్రవక్త (స) మదీనా కు ప్రస్థానం చేసిన 8 సంవత్సరాల 6 నెలల తరువాత చోటు చేసుకున్నది. ప్రవక్త (స) మక్కా వైపు బయలుదేరినారు. ప్రవక్త (స) మరియు ప్రవక్త (స)తో ఉన్నటు వంటి ముసల్మానులందరు ఉపవాసాలు ఉన్నారు. చివరికి ప్రవక్త (స) ఖుదైద్ మరియు ఉస్ఫాన్‌ల మధ్య ఉన్నటు వంటి కదీద్ చెలిమ వద్దకు చేరుకున్నారు. ప్రవక్త (స)అక్కడి నుండి ఉపవాసాలను విడిచి పెట్టారు. కావున ముసల్మానులు కూడ ఉపవాసాలను విడిచి పెట్టారు. **(బుఖారి కితాబుల్ ముఘాజి, బాబ్ ఘజ్వతుల్ ఫతహ్ ఫీ రమజాన్ హదీస్ 4276)**

ఈ విషయాన్ని గూర్చి బుఖారి విశ్లేషకులు అల్లామా ఇబ్నే హాజర్ ఇలా పేర్కొన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలుదేరిన రోజే ప్రవక్త (స) ఉపవాసాలను వీడారు అని అనడం సరికాదు. ఎందుకనగా మదీనా మరియు కదీదల మధ్య చాలా రోజులు ప్రయాణించవలసి ఉంటుంది.

**(ఫతహుల్ బారి, సంపుటి 4, పేజి 227, కితాబుస్సౌమ్, బాబ్ ఇజా అసామ అయ్యామా మిన్ రమజాన సుమ్మ సాఫిర్ ఖదీమి కుతుబ్ ఖాన ఆరాబ్ భాఘ్, కరాచి)**

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులతో కలిసి ఏ ప్రాంతంలో ఉపవాసం వీడారు? అనే ఆంశంను గూర్చి కథనాలలో భిన్నాభిప్రాయాలు గలవు. అనేక ప్రాంతాల పేర్లు పొందుపర్చడం జరిగింది. కొందరు కదీద ప్రాంతంలో ఉపవాసంను వీడారని పేర్కొన్నారు. ఇందుకు చెందిన మరిన్ని వివరాలను చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ప్రయాణం మధ్యలో ఉపవాసంను ఎక్కడ వదిలారు? అని విషయంలో భిన్నమైన కథనాలు లభిస్తున్నాయి. అల్లామా అయినీ అంచనా ప్రకారంగా కొందరు కదీద ప్రాంతానికి బదులుగా ఉస్ఫాన్ అని పేర్కొన్నారు. కొందరు కురాఅల్ ఘమీమ్ ప్రాంతాన్ని పేర్కొన్నారు. కొందరు ఖుదీద అని పేర్కొన్నారు. ఖాజి అయాజ్ గారు ఇలా తెలిపారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపవాసంను వీడిన ఆ ప్రాంతాన్ని గూర్చి కథనాలలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పైగా ఆకథనాలన్నింటిలో ఒకే ఘటనను గూర్చి ప్రస్తావించడం జరిగింది. పేర్కొనబడిన ప్రాంతాలన్ని ఒకదానికి మరొకటి సమీపంలోనే ఉన్నాయి. ఆ ప్రాంతాలన్నియు ఉస్ఫాన్ పరిదిలోకే వస్తాయి.

**(ఉమ్దతుల్ ఖారి, సంపుటి 11, పేజి 68, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అరజ్ అనే ప్రాంతం నుండి బయలు దేరిన తరువాత మార్గమధ్యలో ప్రవక్త (స) ఒక కుక్కను చూశారు. దాని పిల్లలు ఆ కుక్క పాలు త్రాగుచున్నాయి.

జంతువుల పట్ల కనికరం చూపించు ఘటన ఇక్కడ ప్రస్తావించబడింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జఅయిల్ బిన్ సురాఖ రజిను ఆ కుక్క ముందు నిలబడమని ఆదేశించారు. అనగా ఆ కుక్క పాలు త్రాపించున్న చోట దానికి అడ్డుగా నిలబడమని ఆదేశించారు. తద్వారా సైన్యంలో ఏ ఒక్కరు కూడ ఆ కుక్కను గాని, దాని పిల్లలను గాని ఏ విధమైన ఇబ్బందికి గురి చేయకుండా ఉండ గలరు. వాటికి ఎలాంటి ఇబ్బందిని కలుగకూడదు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుడచారులను పట్టుకోవడం కోసం ఒక అశ్వధళ బృంధాన్ని ముస్లిం సైన్యం కంటే ముందే పంపించారు. బనూ ఖుజాఅ తెగ వారు కూడ దారి వెంట ఎవ్వరిని వెళ్ళకుండ అడ్డుకునేవారు. ఇతర తెగల వారు కూడ అడ్డుకునేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపిన బృంధం హవాజిన్‌కు చెందిన ఒక గుడచారిని పట్టుకోని తీసుకవచ్చింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని ప్రశ్నించగా హవాజిన్ ప్రజలు ముసల్మానులకు వ్యతిరేకముగా కార్యకలపాలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

ప్రవక్త (స) ఇలా అన్నారు. అల్లాహ్‌యే మాకు చాలును. అతడే అందరి కంటే గొప్ప రహస్యమయుడు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజితో ఆ గుడచారి ముందుకు వెళ్ళి తమ వారికి సమాచారంను అందించకుండా అతనిని బంధించమని ఆదేశించారు. ప్రవక్త (స) ఖుదైద ప్రాంతానికి చేరుకున్న తరువాత అక్కడ ఉన్నటు వంటి బనూ సులైమ్ తెగకు చెందిన 1000 మంది సైన్యంలో చేరిపోయారు. ఈ ప్రాంతంలో ప్రవక్త (స) పతాకాలను, జెండాలను ఏర్పాటు చేశారు. వారిని వివిధ తెగలతో కూడిన బృంధాలుగా వేరుచేశారు. ఖుదైద ప్రాంతంలో తెగల ఆధారముగా దైవ ప్రవక్త (స) సైన్యం ఏర్పాట్లు చేసుకున్నది. ప్రతి తెగకు చెందిన సైన్యానికి ఆ తెగకు చెందిన వ్యక్తినే నాయకుడిగా నియమించడం జరిగింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అన్సారులను వారి వారి వంశ ప్రతిపాధికతను ఆధారం చేసుకోని 12 బృంధాలుగా విభజించారు. 6 బృంధాలు ఖజ్‌రజ్ వంశీయులవి, 6 బృంధాలు ఔస్ వంశీయులవి. ముహాజిర్లకు మూడు జెండాలను ఏర్పాటు చేయడం జరిగింది. హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి, హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి, హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజిలకు వాటిని అప్పగించడం జరిగింది. **(సుబూలుల్ హుదా సంపుటి 5, పేజి 212, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)( ఫతహ్ మక్కా బాష్మీల్ పేజి 167-175, నఫీస్ అకాడమీ కరాచి)(దాయిరే మాఅరిఫ్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 9, పేజి 79, బజమే ఇఖ్బాల్ లాహోర్)(సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 9, పేజి 133 దారుస్సలాం) (ఫతహుల్ బారి సంపుటి 8, పేజి 8 ఖదీమీ కుతుబ్ ఖానా ఆరామ్ బాఘ్ కరాచి)**

ఈ యుద్ధ క్రమంలో ఒక ఘటన చోటు చేసుకున్నట్లు గలదు. అదేమనగా అబూ సుఫ్యాన్ బిన్ హారిస్ (ఈ అబూ సుఫ్యాన్ మరొకరు. ఇతడు అబూ సుఫ్యాన్ బన్ హరబ్‌కాదు) మరియు అబ్దుల్లాహ్ బిన్ ఉబై ఉమయ్యలు ఇస్లాంను స్వీకరించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన్న కుమారుడు మరియు పాలు త్రాగిన సోదరుడు అయినా అబూ సుఫ్యాన్ బిన్ హారిస్ ( ఇతడు ప్రవక్త (స) పిన్నాన్న కుమారుడు మరియు ఒకేతల్లి పాలు త్రాగిన వ్యక్తి) తన కుమారులైన జాఫర్ మరియు అబ్దుల్లాహ్ బిన్ ఉబై ఉమయ్య బిన్ ముఘైరలతో కలిసి మక్కా నుండి బయలుదేరినారు. వీరు మక్కా మరియు మదీనాల మధ్య ఉన్నటు వంటి సనియ్యతుల్ ఇఖాబ్ అనే పేరు గల ప్రాంతంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసారు. వీరు ఇరువురు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను బద్ధ శత్రువులుగా భావించేవారు. అందువలన ప్రత్యక్షముగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కలవడానికి వారికి ధైర్యం చాలలేదు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉబై ఉమయ్య గారి సోదరి అయినా విశ్వాసుల తల్లి హజ్రత్ ఉమ్మే సల్మా రజి గారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో మీ పిన్నాన్న కుమారుడు అనగా అబూ సుఫ్యాన్ బిన్ హారిస్ మరియు మీ సమీప బంధువైన అబ్దుల్లాహ్ మిమ్ములను కలవడానికి వచ్చారు అని విన్నవించుకున్నారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారి అవసరం నాకు లేదు, నేను వారిని కలవను అని జవాబు ఇచ్చారు. ప్రవక్త (స) మరల ఇలా అన్నారు. మా పిన్నాన్న కుమారులు నన్ను అవమానించారు. అతడు కవి. అతడు ప్రవక్త (స)ను దూషించుతూ కవితలు వ్రాసేవాడు. అబ్దుల్లాహ్ మక్కాలో నన్ను ఎంతగానో బాధించాడు. బద్ధశత్రుత్వంను చూపారు. అలాంటి వారితో నేను ఎలా కలవను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ మాటలు అబూ సుఫ్యాన్ బిన్ హారిస్‌కు అందినప్పుడు అతడు మనోవేధనకు గురై ఇలా అన్నాడు. ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను అయిష్టపడుచున్నచో, నాకు కలిసే అవకాశాన్ని కల్పించనిచో నేను మరియు నా తోడుగా వచ్చిన ఈ నా కుమారుడు ఇద్దరం కలిసి ఎడారులకు, అడువులకు వెళ్ళిపోతాము. ఆకలి దప్పికలతో అలాగే చనిపోతాము. వారి ఈ ఆవేధన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేసినప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని తమ వద్దకు పిలిపించుకున్నారు. ఆపై వారికి కలిసే భాగ్యాన్ని కల్పించారు. ప్రవక్త (స) మనస్సు వెంటనే చలించిపోయింది. అందువలన వారు ఇరువరు ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత వారు ముసల్మానులుగా మంచి జీవితాన్ని జీవించారు.

అబూసుఫ్యాన్ బిన్ హారిస్ గురించిన పరిచయం ఇలా గలదు. నేను ముందుగా తెల్పినట్లుగా ఈ అబూసుఫ్యాన్ వేరొకరు. ఇస్లామీయ చరిత్రలో ఇద్దరు అబూసుఫ్యాన్‌లు ఎక్కువ ప్రాచుర్యంను పొందారు. ఒక అబూసుఫ్యాన్ ఖురైష్‌లకు చెందిన మక్కా నాయకుడు. హజ్రత్ హంజా రజి గారి కాలేయమును రుచిచూసినటు వంటి హిందా భర్త. కాని ఇక్కడ ప్రస్తావించబడిన అబూసుఫ్యాన్ అబ్దుల్ ముత్తలిబ్ కుమారులలో ఒకరిగా ప్రాచుర్యం పొందరు. వీరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిన్నాన్న కుమారుడు.

చరిత్రకారులు కొన్ని సార్లు ఒకే రకమైన పేర్ల వలన పొరపాటుకు గురవు తుంటారు. అందువలన అబూసుఫ్యాన్ బిన్ హారిస్ కు బదులుగా అబూ సుఫ్యాన్ బిన్ హరబ్ అని పేర్కొంటారు.

హునైన్ యుద్ధంలో ముసల్మానులు చెల్లాచెదురైనప్పుడు అబూ సుఫ్యాన్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గాడిద యొక్క ముక్కు త్రాడు పట్టుకోని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు నిలబడ్డారు. చాలా మంది రచయితలు ఇక్కడ అబూ సుఫ్యాన్ బిన్ హరబ్ గా భావించారు. కాని చరిత్రకారులు మాత్రం అతడు అబూసుఫ్యాన్ బిన్ హరబ్ కాదు, అతడు అబూ సుఫ్యాన్ బిన్ హారిస్ అని పేర్కొన్నారు. ఇతడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి సోదరుడు. ఒకే తల్లి పాలు త్రాగినవారు. అనగా హలీమా సఅదియా ఇరువురికి పాలు త్రాపించారు.

వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను చాలా అభిమానించేవారు. కాని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ప్రకటన చేసినప్పుడు ఇతడు బద్ధ శత్రువుగా, తీవ్ర వ్యతిరేకిగా మారిపోయాడు. ఇతడు మక్కాకు చెందిన ప్రముఖ కవులలో పరిగణించబడేవాడు. వ్యతిరేకత వలన ఇతడు ప్రవక్త (స)ను అవమానిస్తూ అనేక కవితలు వ్రాసాడు. హ(జత్ హస్సాన్ బిన్ సాబిత్ రజి అట్టి అవమాన కరమైన కవితలకు సమాధానంగా కవితలు చదివేవారు. వారి కవితలలో ఎక్కడైతే అబూ సుఫ్యాన్‌కు ఈ విషయాన్ని చేరవేయండి అని వస్తుందో దాని అర్థం కూడ అక్కడ అబూ సుఫ్యాన్ బిన్ హారిస్‌యే. తారీఖుల్ ఖమీస్‌లో ఇలా గలదు. అబూ సుఫ్యాన్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకోని ఇలా విన్నవించుకున్నాడు. **తల్లాహి లఖద్ ఆసరకల్లాహు అలైనా వ ఇన్ కున్నా లఖాతియీన** అని పలికాడు. ఇది యూసూఫ్ అధ్యాయానికి చెందిన 92వ సూక్తి. **తల్లాహి లఖద్ ఆసరకల్లాహు అలైనా వ ఇన్ కున్నా లఖాతియీన** ఈసూక్తి అర్థమేమనగా, వారు ఇలా అన్నారు. మేము అల్లాహ్ ప్రమాణంగా తెల్పుచున్నాము. అల్లాహ్ నిశ్చయముగా మీకు మాపై ప్రాధనత్యతను ఇచ్చాడు. నిశ్చయముగా మేము తప్పు చేసినవారము. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబూ సుఫ్యాన్ తో ఇలా అన్నారు.

లా తస్‌రీబ అలైకుముల్ యౌమ యఘ్ఫిరుల్లాహు లకుం వ హువ అర్‌హముర్రహిమీన్ (యూసూఫ్:93) ఇక మీపై ఎలాంటి అపవాదు ఉండదు. అల్లాహ్ మిమ్ములను క్షమించునుగాకా!. అతడు కరుణించేవారందరి కంటే ఎక్కువ కరుణించేవాడు. హ(జత్ అలీ రజి అబూ సుఫ్యాన్‌కు "నీవు ఈ సూక్తిని వాక్యముగా పలుకుతూ దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో క్షమాపణలు కోరుకొనుము. " అని సలహా ఇచ్చినట్లు కథనాలలో గలదు. కథనాలలో ఈ విధముగా గలదు. అబూ సుఫ్యాన్ ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో నిలబడినప్పుడు అతడు సిగ్గు మరియు భిడియం వలన తన తలను పైకి ఎత్తలేక పోయాడు. మొత్తానికి అబూసుఫ్యాన్ బిన్ హారిస్ గతంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కించపరుస్తూ కవితలు వ్రాసేవాడు, కాని అతడు ఇస్లాంను స్వీకరించిన తరువాత తన కవితలన్నింటని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల ప్రేమాభిమానాలతో నింపుతూ వ్రాసేవాడు. అతడు ఇస్లాంను స్వీకరించిన తరువాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వైభవాన్ని కొనియాడుతూ ఒక పద్యమునుకూడ వ్రాసాడు.

ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం పోలికలు కనిపించే వ్యక్తులలో హ(జత్ అబూసుఫ్యాన్ బిన్ హారిస్ కూడ ఒకరు.

ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వర్గపు శుభవార్తను అందించారు. వారు అత్యంత వైభవంతమైన అనుచరులలో లెక్కింపబడేవారు. వారి ఇస్లామీయ జీవితం చాలా గొప్పగా సాగింది. మృతి చెందడానికి మూడు రోజుల ముందే వారే స్వయముగా తమ సమాధిని త్రవ్వుకున్నారు. మృతి చెందే సమయం సమీపించినప్పుడు నా గురించి ఏడ్వకూడదు, నేను ఇస్లాంను స్వీకరించిన తరువాత నుండి నేను ఎలాంటి పాపము చేయలేదు అని చెప్పారు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత వారు దు:ఖంతో కూడిన ఒక కవితను వ్రాసి తన మనోభావాలను అందులో వ్యక్తపరిచాడు. వాటిలోని కొన్ని పంక్తుల అర్థాలు ఈ విధముగా ఉన్నాయి. నా రాత్రి ఇంకా ముగయడం లేదని నేను చాలా ఆందోళనలో ఉన్నాను. కష్టజీవుడి రాత్రి చాలా పొడువుగా ఉంటుంది. ఏడుపు నాకు కొంత ఉపశమాన్ని కల్గించింది. ఈ ఏడుపు ముసల్మానులకు జరిగిన నష్టాన్ని చూసినచో అసలు బాధే కాదు. ఏ సాయంత్రం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించారో ఆ సాయంత్రం మా కష్టాలను ఇంకా పెంచింది. ఇబ్బందులకు గురి చేసింది. మా ప్రాంతం ఆ కష్టాల వలన మాతో పాటుగా తలక్రిందులయ్యే టట్లుగా అనిపించసాగింది. మరల ఇలా వ్రాసాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించడం వలన దైవవాణి పరంపర నిలిచిపోయింది. జిబ్రాయిల్ ఉదయం సాయంత్రం తీసుకోని వచ్చే ఖుర్ఆన్ కరీం అవతరణ ఆగిపోయింది. హ(జత్ ఫాతిమా రజిను ఉద్దేశిస్తూ ఒక పంక్తిలో ఇలా పేర్కొన్నాడు. ఓ పాతిమా! ఒకవేళ నీవు ఈ సమయంలో ఏడ్చినచో నీ ఏడుపు సబబే అవుతుంది. ఒకవేళ ఏడ్వకుండా ఉన్నచో ఇదే అసలైన ధర్మం. కావున నీవు సహనంలో తలదాచుకో. ఎందుకనగా అందులోనే అల్లాహ్ వైపు నుండి పుణ్యఫలం లభిస్తుంది. అదే అన్నింటికంటే గొప్ప అనుగ్రహం. నీవు నీ తండ్రి అయినా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విశిష్టతలను ప్రచారం చేయుము. ప్రశంసించడంలో అలసిపోకు. ఎందుకనగా వారిని ఎంతగా ప్రశంసించిన కూడ ఆ ప్రశంస ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాధాన్యతను పూర్తిగా ప్రస్తావించలేదు. ఆ పద్యంలో వారు ఇలా పేర్కొన్నారు.

**ఫఖబ్‌రు అబీకి సయ్యిదు కుల్లి ఖబ్‌రిన్**
**వఫీ సయ్యిదు న్నాసి ర్రసూలు**

ఓ ఫాతిమా! నీ తండ్రి సమాధి అన్ని సమాధులకు నాయకత్వం వహించును. ఎందుకనగా అందులో మానవజాతి నాయకులైన రసూలే కరీం (స) సమాధి చేయబడ్డారు. హ(జత్ అబూసుఫ్యాన్ హిజ్రి 15వ సం॥ లేదా 20వ సం॥లో మృతి చెందారు. హ(జత్ ఉమర్ రజి వారి జనాజ నమాజ్‌ను చదివించారు.

ఇక మరొక వ్యక్తి అయినా అబ్దుల్లాహ్ బిన్ అబూ ఉమయ్యకు చెందిన సంక్షిప్త పరిచయం ఇలా గలదు. వారి అసలు పేరు హుజైఫా. వీరు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మేనత్త ఆతికా గారి కుమారుడు. ఈ వారు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు మేనత్త తరుపున సోదరుడైనాడు. అదే విధముగా ఉమ్ముల్ మోమినీన్ హ(జత్ ఉమ్మే సలమా రజి గారికి సోదరుడు. ప్రవక్త (స) ప్రవక్తుత్వ ప్రకటన చేసిన సమయంలో ఇతడు ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తీవ్రముగా వ్యతిరేకించసాగాడు. అందరి కంటే ఎక్కువగా వ్యతిరేకించ సాగాడు. ఖుర్ఆన్ కరీంలో ఈ విధముగా గలదు. **వఖాలూ లన్ న్నూమిన లక హత్తా తఫ్‌జురలనా మినల్ అర్‌జి యన్‌బూఅన్ (బనీ ఇస్రాయీల్:91)** వారు ఇలా కూడ అన్నారు. నీవు మా కోసం భూమిలో నుండి చెలిమను బయటికి తీసేవరకు మేము అస్సలు నీ ఏ మాటను వినము. ఇలా పలికిన వ్యక్తి ఈ అబ్దుల్లాహ్‌యే అని చెప్పుకోవడం జరుగుతుంది. కాని ఇస్లాంను స్వీకరించిన తరువాత ఎంతో అంకిత భావంతో హునైన్ యుద్ధంలో పాల్గొన్నారు. అదే విధముగా తాయిఫ్ యుద్ధంలో ఒక బాణము తగలడంతో మృతి చెందారు.

**(ఉసదుల్ ఘాబా సంపుటి 6, పేజి 141-143, సంపుటి 3, పేజి 176, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(తారీఖుల్ ఖమీస్ సంపుటి 2, పేజి 474, దారుస్సాదిర్ బీరూట్)(అల్ ఇస్తియాబ్ సంపుటి 3, పేజి 868, దారుల్ జీల్ బీరూట్)(షరఅ అల్లామా జర్కాని సంపుటి 3, పేజి 399-401, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(సహి బుఖారి కితాబుల్ ముఘాజి బాబ్ ఖౌలిల్లాహి తాలాల వ యౌముల్ హునైన్.. హదీస్ 4317)**

ఈ యుద్ధ సమయంలో హ(జత్ అబ్బాస్ రజి సైన్యం ముసల్మానులతో కలిసిన ఘటన కూడ లిఖించబడింది. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా నుండి ప్రయాణంను ప్రారంభించారు. అనగా హ(జత్ అబ్బాస్ రజి మదీనాకు ప్రస్థానం చేయు సంకల్పంతో మక్కా నుండి బయలుదేరినారు. ఈ క్రమంలో హ(జత్ అబ్బాస్ రజి జుహ్‌ఫా ప్రాంతంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసారు. జుహ్‌ఫా అనే ప్రాంతం మక్కా నుండి 74 మైళ్ళ దూరంలో ఉన్నది. హ(జత్ అబ్బాస్ రజి తన సామాగ్రిని మదీనాకు పంపించారు. ఆపై స్వయముగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి మక్కాకు బయలు దేరినారు. (సుబూలుల్ హుదా సంపుటి 5, పేజి 213-214, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(అర్రోజుల్ మఅతార్ ఫీ ఖబరుల్ అఖ్‌తార్ పేజి 156, మక్తబా లిబ్నాన్ 1984)

హ(జత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రజి గారి సంక్షిప్త పరిచయం ఇలా గలదు. హ(జత్ అబ్బాస్ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పిన్నాన్న. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే రెండు లేదా మూడు సంవత్సరాలు వయస్సురీత్య పెద్దవారు. తన కుమారుడు ఫజల్ ఇబ్నే అబ్బాస్ అబూల్ ఫజల్ అనే పేరుతో కూడ పిలువబడేవారు. హ(జత్ అబూ తాలిబ్ తరువాత సిఖాయా అనగా హాజ్ యాత్రీకులకు నీళ్ళు త్రాపించే బాధ్యత వీరికే దక్కింది. అఖ్బా ప్రాంతంలో అన్సార్‌లు బైఅత్ చేసినప్పుడు హ(జత్ అబ్బాస్ రజి ప్రవక్త (స)కు తోడుగా ఉన్నారు. అదే విధముగా హునైన్ యుద్ధ సమయంలో ప్రవక్త (స)తో పాటు నిలకడగా నిలుస్తూ యుద్ధం చేశారు. హిజ్రి 32 లేదా 33వ సంవత్సరంలో వీరు మృతి చెందారు. హ(జత్ అబ్బాస్ రజి ఇస్లాంను స్వీకరించు విషయంను గూర్చిన కథనాలు ఇలా గలవు. కొందరి దృష్టిలో వారు ప్రస్థానం కంటే ముందు ఇస్లాంను స్వీకరించారని, మరికొందరి దృష్టిలో బదర్ యుద్ధం ముందు ఇస్లాంను స్వీకరించారని, కొందరి దృష్టిలో ఖైబర్ యుద్ధానికి సమీపంలో ఇస్లాం స్వీకరించారని, ఇంకా కొందరు మక్కా విజయానికి కొన్ని రోజుల ముందు ఇస్లాంను స్వీకరించారని పేర్కొనడం జరిగింది. హ(జత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారి పరిశోధనల ప్రకారం అఖ్బా సానియా వరకు వారు ఇస్లాంను స్వీకరించలేదు. కావున వారు రజి అక్బా సానియాను గూర్చి ఇలా పేర్కొన్నారు. ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం అప్పటి వరకు అన్యారాధుడిగా ఉన్నటు వంటి, మరియు ప్రవక్త (స)తో అమితమైన ప్రేమను కల్గిఉన్నటు వంటి తమ పిన్నాన్న గారితో కలిసి వెళ్ళారు. కావున హ(జత్ అబ్బాస్ రజి బదర్ యుద్ధం కంటే ముందే ఇస్లాంను స్వీకరించారనే ఎక్కువగా విశ్వసించడం జరుగుతుంది. వాస్తవానికి చాలా మంది రచయితలు, చరిత్రకారులు వారు మక్కాలోనే ఇస్లాంను స్వీకరించారని, కాని ఆ విషయాన్ని బహిర్గతం చేయలేదని ఏకాభిప్రాయాన్ని కల్గియున్నారు. అంతేగాకా వారు మక్కా మరియు మక్కా వాసుల సమాచారంను ఎప్పటికప్పుడు ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు చేరవేస్తూండేవారు. అంతేగాకుండా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ హ(జత్ అబ్బాస్ రజి మక్కాలో ఉండడం వలనే ఎక్కువ ప్రయోజనం ఉంటుందని తెలిపారు. **(అల్ ఇస్తియాబ్ ఫీ మాఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పేజి 810-812, 817)(ఉసదుల్ ఘాబా సంపుటి 3, పేజి 163-164, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(సహాబ కరాంవ తాబయీన్ కి జిందగియోంకా తాఅరుఫ్ తాలీఫ్ ముహమ్మద్ నాసిరొద్దిన్ పేజి 588)(ముంతఖిబ్ సీరత్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంల ప్రొఫేసర్ డాక్టర్‌అబ్దుల్ అజీజ్ ఇబ్రాహీముల్ అమ్రీ పేజి 393)(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హ(జత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 228)**

మక్కా విజయాన్ని గూర్చి హ(జత్ అబూబకర్ రజియల్లాహు తాలా అన్‌హు ఒక కలచూశారు. అది ఈ విధముగా గలదు. హ(జత్ అబూబకర్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో తమ కలను ఈ విధముగా వినిపించారు. ఓ దైవ ప్రవక్తా! నేను ఒక కలను చూశాను. ఆ కలలో నేను మనం మక్కాకు సమీపంలో ఉన్నట్లుగా చూశాను. ఒక కుక్క అరుస్తూ మనవైపు వచ్చింది. మనం దాని వద్దకు వెళ్ళినప్పుడు అది వెల్లకిలా పడుకుంది. దాని నుండి పాలు కారుతున్నాయి. అందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. ఆ

మక్కా వాసుల చెడు మన నుండి దూరమై, మంచి సమీపించనున్నది. ప్రవక్త (స) ఈ విధముగా అర్థం చెప్పారు. వారు మీ బంధుత్వమును ఆధారంగా చూపుతూ మీ అభయంలోకి వస్తారు. మీరు వారిలో కొందరిని కలుసుకోబోతున్నారు. మరల ప్రవక్త (స) హజ్రత్ అబూబకర్ రజితో ఇలా అన్నారు. మీకు అబూసుఫ్యాన్ ఎదరు పడినచో అతడిని హత్య చేయండి. ఈ అబూసుఫ్యాన్ మరొకరు. **(దలాయిలే నభువ్వత్, లిల్ బేహుఖీ సంపుటి 5, పేజి 48, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)**

మొత్తానికి ప్రవక్త (స) సైన్యం ప్రయాణం కొనసాగుతుంది. మర్రు జ్జహ్‌రాన్‌లో ప్రవక్త (స) బస చేశారు. ఇలా లిఖించబడింది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సైనిక వ్యూహం మరియు దుఆల ఫలితముగా ఎంత పెద్ద అద్భుతం జరిగిందనగా మదీనా నుండి బయలుదేరిన 10వేల మందితో కూడిన సైన్యం 400ల మైళ్ళ దూరం ప్రయాణించి మక్కాకు కేవలం 5 మైళ్ళ దూరానికి చేరుకోని బస చేసింది. అయినా కూడ మక్కా వారికి ఈ విషయం గూర్చి తెలియనే తెలియలేదు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇషా సమయంలో మర్రు జ్జహరాన్‌లో బస చేశారు. ఈ ప్రాంతం మక్కా మరియు ఉస్ఫాన్‌ల మధ్య మక్కా నుండి 5 మైళ్ళ దూరంలో ఉన్నది. ప్రవక్త (స) తమ అనుచరులను ఆదేశించగా వారు 10 వేల అగ్నిజ్వాలలను వెలిగించారు. సైనిక పర్యవేక్షణ కోసం హజ్రత్ ఉమర్ రజిను నియమించడం జరిగింది. **(సుబూలుల్ హుదా సంపుటి 5, పేజి 213-214, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ఇన్‌సైక్లోపీడియా సీరతున్నబీ (స) పేజి 188, దారుస్సలాం)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 5, పేజి 123, దారుల్ కుతుబుల్c ఇల్మియత్ బీరూట్)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇస్లామీయ సైన్యంను గూర్చి, ఎలాంటి సమాచారం తెలియకుండానే ఇస్లామీయ సైన్యం ఏ విధముగా మక్కా వరకు చేరుకున్నది అనే విషయాన్ని ఈ విధముగా లిఖించారు. " అహ్‌జాబ్ చారిత్రక యుద్ధం తరువాత మరే యుద్ధానికి ఇంత పెద్ద ఎత్తున అరబ్‌సైన్యం ఏకం కాలేదు. అహ్‌జాబ్ యుద్ధంలో 10వేల మంది సైనికులు ఉన్నారు. కావున అరబ్ చరిత్రలో ఇంత పెద్ద సైన్యానికి ఇది రెండవ ఉదాహరణ. "ఇది ముసల్మానుల సైన్యం. "కాని మదీనా నుండి ఇంత పెద్ద సైన్యం బయలుదేరుతుంది. కాని ఎవరికి ఈ విషయం తెలియలేదు. మరొవైపు అల్లాహ్ తాలా తన మహత్యంగా " నేను నా శక్తిపీఠాన్ని ప్రదర్శిస్తాను, వారి శక్తిని నాశనం చేస్తాను " అని తెలిపాడు. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయలుదేరినారు. ప్రవక్త (స) ఇలా దుఆ చేశారు. ఓ అల్లాహ్! నేను నీతో చేయు దుఆ ఏమనగా, నీవు మక్కా వారి చెవుల వినికిడిని తీసివేయుము. వారి గూడచారులను అంధులుగా మార్చుము. వారు మమ్ములను చూడకూడదు, మా ఏ విషయం వారికి తెలియకూడదు. మొత్తానికి ప్రవక్త (స) బయలు దేరినారు. మదీనాలో వందలాది కపట విశ్వాసులు ఉన్నారు. అయినా కూడ మదీనా నుండి 10వేల మందితో కూడిన సైన్యం బయలుదేరుతుంది. మక్కా వారికి ఈ విషయమే తెలియకుండ ఉంటుంది. "

**(సీరే రూహాని, (7) అన్వారుల్ ఉలూమ్, సంపుటి 24, పేజి 262)**

నిజానికి మదీనా నుండి 7వేల మందితో కూడిన సైన్యమే బయలు దేరింది. కాని అది కూడ చాలా పెద్ద సైన్యం. మిగిలిన వారు మార్గంలో కలుస్తూ వచ్చారు. అయినా కూడ మదీనాలో ఉన్నటు వంటి కపట విశ్వాసులకు ఈ విషయాన్ని మక్కా వారికి చేరవేసే అవకాశమే లభించలేదు. ముందుగా తెల్పినట్లుగా ఖురైష్‌లకు గాని, మక్కా వాసులకు గాని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా నుండి బయలుదేరిన విషయంగాని, మక్కాకు సమీపంలో బస చేసిన విషయంగాని ఇంకా తెలియలేదు. కాని ప్రవక్త (స) వారిపై దాడి చేస్తారనే ఆందోళన వారితో తప్పకుండా ఉన్నది. కాని ముసల్మానులే వారిపై దాడి చేస్తారనే నమ్మకం మాత్రం వారికి లేకుండెను. హాc మక్కా వాసులు కొద్ది మేరకు తప్పకుండా జాగ్రతగా ఉండడం ప్రారంభించారు. రాత్రి వేళ తమ నగర చుట్టు ప్రక్కల కాపాల నిర్వహిస్తూ తిరుగుతూ ఉండేవారు. ఈ క్రమంలోనే ఒక రాత్రి అబూ సుఫ్యాన్ మరియు మక్కాకు చెందిన ఇతర నాయకులు హకీం బిన్ హిజామ్ మరియు బుదైఎ బిన్ వర్ఖాలు కలిసి కాపలా కోసం తిరుగుతున్నారు. వారు సైన్యాన్ని, గుడరాలను, మంటలను చూశారు. అవి ఆరఫాత్‌కు చెందిన మంటల వలె కనిపించసాగాయి. కావున వారు పరస్పరం అంచనా వేసుకోసాగారు. వీరు బహుశా బనూ కాఅబ్ అనగా ఖుజాఅ తెగవారై ఉండవచ్చును. వారికి సమీపంలో రక్తపాతం సృష్టించిన యుద్ధం గుర్తుకు వచ్చింది. ఆ తరువాత మరల వారే లేదు లేదు, వారి సంఖ్య ఇంత లేదు, వారు కాదు అని అంచనా వేసుకోసాగారు. మరల ఇలా అనుకున్నారు. బహుశా బనూ హవాజిన్ వారై ఉండవచ్చును. ఆ తరువాత వారే కాదు కాదు వారు కాదు అని ఆలోచనలో పడ్డారు. అలా వారు అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్ళుతుండగా వారికి గుర్రాల గీంకారములు, ఒంటెల సకిలింపులు వినిపించసాగాయి. అవి వారిని తీవ్ర భయాందోళనలకు గురి చేశాయి. **(సుబూలుల్ హుదా సంపుటి 5, పేజి 213-214, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)( ఫతహ్ మక్కా బాష్మీల్ పేజి 199, నఫీస్ అకాడమీ కరాచి)**

వారు అలా మాట్లాడుకుంటూ ఉండగానే, చుట్టు ప్రక్కల పరిసరాలను పరిశీలిస్తూ, కాపాల కాస్తూ తిరుగుతున్న ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గూడచారులు వారిని పట్టుకున్నారు. వారిని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రవేశపెట్టుటకు తీసుకవెళ్ళారు. మరొక కథనములో అబూ సుఫ్యాన్ సమీపంలోకి వస్తున్నట్లుగా అల్లాహ్ తాలా దివ్యస్వప్నం ద్వార ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలియజేశాడు. ఈ విషయాన్ని గూఙ్చి హజ్రత్ అబూ లైలా రజి ఇలా ఉల్లేఖించారు. మేము మర్రు జ్జహరాన్ ప్రాంతంలో ప్రవక్త (స)తో పాటు ఉన్నాము. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అబూ సుఫ్యాన్ మక్కాకు సమీపంలోని ఒక లోతట్టు ప్రాంతమైన అరాక్‌లో ఉన్నాడు అతనిని పట్టుకరండి" అని అన్నారు. మేము అక్కడికి వెళ్ళాము అతనిని పట్టుకున్నాము. ఇబ్నే ఉఖ్బా ఇలా పేర్కొన్నాడు. అబూ సుఫ్యాన్, హకీం బిన్ హిజామ్ మరియు బుదైల్ బిన్ వర్ఖాలకు తెలియకుండానే ప్రవక్త (స) అనుచరుల బృంధం వారిని పట్టుకున్నది. ఆ బృంధాన్ని ప్రవక్త (స) గూడచార్యం కోసం పంపించారు. ఆ బృంధ సభ్యులు వారి ఒంటెల ముక్కు త్రాడులను పట్టుకున్నారు. అప్పుడు మీరు ఎవరు?అని అబూ సుఫ్యాన్ అడిగాడు. అందుకు వారు మేము ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులము అని సమాధానం ఇచ్చారు. అబూసుఫ్యాన్ ఇలా అన్నాడు. ఇంత పెద్ద సైన్యం ఒక జాతి వద్దకు చేరుకున్నా కూడ ఆ జాతి వారికి ఈ విషయం తెలవకపోవడం అనేది ఎప్పుడైన జరిగిందా?. అనగా ఎలాంటి సమాచారం లేకుండా ఇంత పెద్ద సైన్యం ఎలా వచ్చింది అని అర్థం.

ఇతర కథనాలలో ఈ విధముగా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మర్రు జ్జహరాన్‌కు చేరుకున్న తరువాత హజ్రత్ అబ్బాస్ రజి మనస్సు మక్కా వారి కోసం మొత్తబడింది. అందువలన రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్లని కంచర గాడిద అయినా షహబా పై స్వారి చేస్తూ అరాక్ ప్రాంతానికి చేరుకున్నారు. ఆపై మనస్సులో " మక్కా వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రాకను గూర్చి సమాచారం అందిస్తూ, ప్రవక్త (స) సైనిక బలంతో మక్కాలోకి ప్రవేశించడానికి ముందే వారు వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అభయాన్ని కోరుకోండి అని నచ్చచెప్పే వ్యక్తులు బహుశా ఎవరైన కలిసిచో బాగుండును " అని ఆలోచించుకోసాగారు. వారు ఆలా ఆలోచిస్తుండగానే అబూ సుఫ్యాన్, హకీం బిన్ హిజామ్ మరియు బుదైల్ బిన్ వరఖాల మాటలను వారు విన్నారు. అబూ సుఫ్యాన్ ఇలా మాట్లాడుతున్నాడు. నేను నేటి వరకు ఇంత పెద్ద సైన్యాన్ని గాని, ఇంత పెద్ద ఎత్తున మంటలను గాని చూడలేదు. బుదైల్ ఇలా అంటున్నాడు. అల్లాహ్ ప్రమాణం! ఇది ఖుజాఅ ప్రజలు పెట్టిన మంటలు. యుద్ధపు ఆకాంక్ష వారి మనోభావాలను రెచ్చగొట్టుతున్నట్లుగా ఉన్నది. అబూసుఫ్యాన్ మరల ఇలా అన్నాడు. అల్లాహ్ ప్రమాణం! ఖుజాఅ వారు బలహీనులు, సంఖ్యా పరంగా కూడ తక్కువగా ఉన్నారు. ఇది వారి సైన్యం కాదు, ఇవి వారి పెట్టిన మంటలు కావు. హజ్రత్ అబ్బాస్ రజి వారి మాటలను విన్నారు. వారిని గుర్తుపట్టారు. అబూ సుఫ్యాన్ కూడ వారిని గుర్తుపట్టాడు. హజ్రత్ అబ్బాస్ అబూ సుఫ్యాన్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకవెళ్ళారు. అతని ఇద్దరు మిత్రులు వెనుదిరిగి వెళ్ళిపోయారు. అబూ సుఫ్యాన్ ఒక్కడినే తీసుకోని వెళ్ళారు. మిగిలిన ఇద్దరిని వదిలి వేశారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అబ్బాస్ రజి ఆ ఇద్దరిని కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి తీసుకవెళ్ళారు. ఇలా రెండు రకాల కథనాలు కూడ ఉన్నాయి. **(సుబూలుల్ హుదా సంపుటి 5, పేజి 214-216, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)(ముఅజముల్ బల్దాన్ అనువాదం డాక్టర్ గులాం జీలానిబర్కీ పేజి 37, అల్ ఫజల్ నాష్రాన్ లాహౌర్)**

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ విషయాన్ని ఈ విధముగా పేర్కొన్నారు. " ఇటువైపు ముసల్మానుల సైన్యం మక్కా వైపు ముందుకు వెళ్ళుచున్నది. మరోవైపు మక్కా ప్రజలు వాతవరణం నిశబ్ధంగా ఉండడాన్ని చూసి చాలా భయందోళనలకు గురికాసాగారు. చివరికి వారందరు పరస్పరం సంప్రదింపులు జరుపుకోని ముసల్మానులు ఏమి చేయాలనుకుంటున్నారో తెలుసుకోవడానికి మక్కా నుండి బయటికి వెళ్ళి చూడమని కోరినారు. అబూసుఫ్యాన్ మక్కా నుండి ఒక రోజు ప్రయాణం చేసిన తరువాత రాత్రివేళ అడవులలో భయంకరమైన మంటలను చూశాడు. తమ గుడారాలన్నింటి ముందు మంటలు ఏర్పాటు చేయండి అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. కాని అడివిలో ప్రతి వ్యక్తి తన గుడారం ముందు 10వేల మంటలను రాజేయడం వలన ఆ మంటలు ఒక భయంకరమైన దృశ్యాన్ని కల్గియున్నాయి. అబూసుఫ్యాన్ తన మిత్రులతో అక్కడ ఏం జరుగుతుంది?, ఆకాశం నుండి ఏమైన సైన్యం దిగిందా? అని అడిగారు. ఎందుకనగా అరబ్‌కు చెందిన ఏ తెగ వద్దకు కూడ ఇంత పెద్ద సైన్యం లేదు. అతని మిత్రులు అనేక తెగల పేర్లను ఉచ్చరించారు, కాని అబూసుఫ్యాన్ వారు కాదని చెప్పాడు. అరబ్‌కు చెందిన ఏ జాతి వద్ద ఇంత సైన్యం ఉన్నది. అలా వారు ఈ విధముగా మాట్లాడుకొనుచుండగానే చికటిలో నుండి అబూ హంజలా! అని పిలుపు వినబడింది. (ఇది అబూ సుఫ్యాన్ యొక్క మరొక పేరు) అందుకు అబూసుఫ్యాన్ అటువైపు చూస్తూ, అబ్బాస్! నీవు ఇక్కడ ఏమి చేస్తున్నావు? అని అడిగాడు. అందుకు వారు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ఉన్నది. ఒకవేళ మీరు త్వరగా ఏదేని నిర్ణయం తీసుకోనిచో మీ కోసం ఓటమి, అవమానం సిద్ధముగా ఉన్నాయి. " (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్ , అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పేజి 337-338)

అనగా ఇక ఇప్పుడు సంధి చేసుకోవడం తప్ప మరేమి లేదు.

మొత్తానికి మిగిలిన వివరాలు తరువాత ప్రస్తావించుతాను. వివరాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఇన్షా అల్లాహ్ తరువాత ప్రస్తావించుతాను. నేను ఎల్లప్పుడు దుఆల చేయమని సూచించినట్లుగానే నేడు కూడ సూచించుతున్నాను. అల్లాహ్ తాలా ప్రపంచాన్ని విపత్తుల నుండి కాపాడుగాకా! ఇప్పుడు పరిస్థితులు తల క్రిందులు అవుతున్నట్లుగా కనిపిస్తున్నాయి. కావున అల్లాహ్ తాలా లాభదాయ పరిస్థితులను కల్పించుగాకా! వినాశనం వైపు వెళ్ళకుండా చూడుగాకా! (ఆమీన్. )

# జుమా ప్రసంగము

గత ఉపన్యాసంలో, దైవ ప్రవక్త (స)తన సైన్యంతో కలిసి మక్కా శివార్లకు ఎలా వివేకంతో చేరుకుని శిబిరాన్ని ఏర్పాటు చేశారో ప్రస్తావించబడింది. పది వేల ప్రదేశాలలో మంటలు వెలిగించాలని ఆయన ఆదేశించారు. అబూ సుఫ్యాన్ మరియు అతని సహచరులు ఈ దృశ్యాన్ని చూసినప్పుడు, వారు చాలా ఆందోళన చెందారు. ఈ సంఘటన యొక్క కొన్ని వివరాలు ఇప్పటికే వివరించబడ్డాయి, నేడు నేను మరికొన్ని వివరణలను ప్రస్తావించుతాను.

---

అబూ సుఫ్యాన్ కూడా ఇస్లాం మతంలోకి ప్రవేశించారు, కాని మక్కా విజయం తర్వాతే అతని హృదయం పూర్తిగా ఇస్లాం వైపు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది.“ఇస్లాంను అంగీకరించిన తరువాత, హకీమ్ బిన్ హిజామ్, “ఓ అల్లాహ్ ప్రవక్తా!, ఈ సైన్యాన్ని మీరు మీ స్వంత ప్రజలను నాశనం చేయడానికి తీసుకువచ్చారా?’ అని అడిగాడు. అందుకు దైవ ప్రవక్త (స) ఇలా జవాబిచ్చారు, ‘వారు అన్యాయం చేశారు. వారు పాపం చేశారు. మీరు హుదైబియా వద్ద కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించారు మరియు ఖుజా తెగపై అన్యాయమైన యుద్ధం చేశారు. అల్లాహ్ స్వయంగా పవిత్రమైనదిగా ప్రకటించిన స్థలం యొక్క పవిత్రతను మీరు ఉల్లంఘిస్తూ అచట యుద్ధం చేశారు.

---

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కదా యొక్క ప్రత్యామ్నాయ పేరు అయిన అజాఖిర్ పర్వత మార్గాన్ని చేరుకున్నప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాపై విజయం సాధించిన రోజున ఈ మార్గం ద్వారా మక్కాలోకి ప్రవేశించారు. ప్రవక్త (స) ఖడ్గాల ఘోష నుండి వచ్చే నిప్పురవ్వలను చూసినప్పుడు, “నేను మిమ్మల్ని పోరాడకుండా నిషేధించలేదా?” అని అన్నారు.

---

ఇప్పుడు నేను ఒక మహిళా సభ్యురాలి గురించి ప్రస్తావించాలనుకుంటున్నాను. ఆమె పేరు అమీనా షహనాజ్ సాహిబా, లాహోర్‌కు చెందిన గౌరవనీయ ఇనాముల్లా సాహిబ్ భార్య, ఆమె ఇటీవల 57 సంవత్సరాల వయసులో మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 27 జూన్ 2025, ( 27 ఎహ్సాన్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

గత ఉపన్యాసంలో, దైవ ప్రవక్త (స)తన సైన్యంతో కలిసి మక్కా శివార్లకు ఎలా వివేకంతో చేరుకుని శిబిరాన్ని ఏర్పాటు చేశారో ప్రస్తావించబడింది. పది వేల ప్రదేశాలలో మంటలు వెలిగించాలని ఆయన ఆదేశించారు. అబూ సుఫ్యాన్ మరియు అతని సహచరులు ఈ దృశ్యాన్ని చూసినప్పుడు, వారు చాలా ఆందోళన చెందారు. ఈ సంఘటన యొక్క కొన్ని వివరాలు ఇప్పటికే వివరించబడ్డాయి, నేడు నేను మరికొన్ని వివరణలను ప్రస్తావించుతాను. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఈ సంఘటనను ఈ క్రింది విధంగా వివరిస్తున్నారు: “హజ్రత్ అబ్బాస్ రజి అబూ సుఫ్యాన్‌కు పాత పరిచయస్తుడు కాబట్టి, ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లంను సందర్శించడానికి తన స్వారీ జంతువుపై కూర్చొమని ఆయనను కోరాడు. అబూ సుఫ్యాన్ చేయి పట్టుకుని, ఆయనను తన ఒంటెపై కూర్చోబెట్టి, వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశానికి చేరుకునే వరకు ఆ జంతువును పరుగెత్తించారు. “తనతో పాటు కాపలాగా నియమించబడిన హజ్రత్ ఉమర్ రజి అబూ సుఫ్యాన్‌ను చంపేస్తాడేమోనని హజ్రత్ అబ్బాస్ రజి భయపడ్డాడు. అయితే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులకు అప్పటికే ఒక ఆదేశం జారీ చేశారు: ‘మీలో ఎవరైనా అబూ సుఫ్యాన్‌ను ఎదుర్కొంటే, అతన్ని చంపవద్దు.’ ఈ“మొత్తం దృశ్యం అబూ సుఫ్యాన్ హృదయంలో ఒక అద్భుత మార్పును కల్గించడం ప్రారంభించింది. అతను ఇలా ఆలోచించాడు, ‘కొన్ని సంవత్సరాల క్రితం, మేము ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఒకే ఒక్క సహచరుడితో మక్కాను విడిచిపెట్టమని బలవంతం చేసాము. ఇప్పుడు, కేవలం ఏడు సంవత్సరాలు గడిచాయి, మరియు అతను పదివేల మంది నీతిమంతులతో కలిసి తిరిగి వచ్చి, ఎటువంటి క్రూరత్వం లేదా అన్యాయానికి పాల్పడకుండా మక్కాను న్యాయంగా జయించాడు మరియు మక్కా ప్రజలు అతన్ని ఎదిరించే శక్తిని కలిగి లేరు.’“కాబట్టి, అబూ సుఫ్యాన్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశానికి చేరుకునే సమయానికి, కొంతవరకు అతని ఆలోచనల తీవ్రత మరియు కొంతవరకు భయం మరియు విస్మయం వలన అతను ఉలిక్కిపడ్డాడు. అతని స్థితిని గమనించిన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్బాస్ రజి వైపు తిరిగి, ‘అబూ సుఫ్యాన్‌ను మీతో తీసుకెళ్లి రాత్రంతా మీతో ఉంచుకోండి’ ఉదయం అతన్ని నా దగ్గరకు తీసుకురండి.’ అని అన్నారు. “దాని ప్రకారం, అబూ సుఫ్యాన్ రాత్రి హజ్రత్ అబ్బాస్ రజి వద్ద గడిపాడు. మరుసటి రోజు ఉదయం, అతను అబూ సుఫ్యాన్‌ను దైవ ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) వద్దకు తీసుకువచ్చారు. అది ఫజ్ర్ సమయం. ఆ తెల్లవారుజామున ప్రార్థనలో నిలబడటం అంటే ఏమిటో మక్కా ప్రజలకు సరిగ్గా తెలియదు. అదుకే “ముస్లింలు తమ చేతుల్లో నీటి పాత్రలతో వస్తూ పోతూ ఉండడాన్ని అబూ సుఫ్యాన్ గమనించాడు. కొందరు వజూ చేస్తున్నారు, మరికొందరు నమాజ్ కోసం వరుసలలో ఉన్నారు. బహుశా తనకు కొత్త రకమైన శిక్ష సిద్ధమవుతుందని అబూ సుఫ్యాన్ భావించాడు. ఆందోళనతో, అతను హజ్రత్ అబ్బాస్ రజి వైపు తిరిగి, ‘ఈ వ్యక్తులు తెల్లవారుజామున ఏమి చేస్తున్నారు?’ అని అడిగాడు. హజ్రత్ అబ్బాస్ రజి, ‘భయపడటానికి ఏమీ లేదు. ఈ ప్రజలు ప్రార్థనకు సిద్ధమవుతున్నారు.’అని చెప్పాడు. “ఆ తర్వాత, అబూ సుఫ్యాన్ వేలాది మంది ముస్లింలు ప్రవక్త (స) వెనుక నిలబడి ఉండటం గమనించాడు. ప్రవక్త (స) రుకూ చేసినప్పుడు, మిగతా అందరూ కూడా రుకూ చేశారు, ప్రవక్త (స) మోకరిల్లుతున్నప్పుడు, వారందరూ కూడ మోకరిల్ల సాగారు. కాపలా విధుల్లో ఉన్న హజ్రత్ అబ్బాస్ రజిను, అబూ సుఫ్యాన్ మళ్ళీ ఇలా అడిగాడు, ‘వారు ఇప్పుడు ఏమి చేస్తున్నారు?. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏమి చేసినా, వారు కూడా అదే చేస్తున్నారు. హజ్రత్ అబ్బాస్ రజి ఇలా జవాబిచ్చారు, ‘మీరు ఎందుకు ఆశ్చర్యపోతున్నారు? వారు నమాజ్ చేస్తున్నారు. కానీ ఇది తెలుసుకోండి – అల్లాహ్ ప్రవక్త (స) వారిని ఆహారం మరియు పానీయాలను మానేయమని ఆదేశిస్తే, వారు దానిని సంకోచం లేకుండా వదిలివేస్తారు.’ అప్పుడు అబూ సుఫ్యాన్ ఇలా వ్యాఖ్యానించాడు, ‘నేను ఖౌసర్ మరియు కిస్రాల ఆస్థానాలను చూశాను, కానీ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అనుచరులు కల్గినటు వంటి అంకిత భావాన్ని నేను ఆయా నాయకుల పట్ల వారి జాతి ప్రజలకు ఉన్నట్లుగా నేను ఎప్పుడూ చూడలేదు.’ అప్పుడు హజ్రత్ అబ్బాస్ రజి ఇలా అన్నాడు, ‘తమ జాతిపై దయ చూపమని మీరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను వినయంగా అభ్యర్థించాల్సిన సమయం ఇది కాదా?. నమాజ్ ముగిసిన తర్వాత, హజ్రత్ అబ్బాస్ రజి అబూ సుఫ్యాన్‌ను దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుకు తీసుకువచ్చారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అతనితో, ‘ఓ అబూ సుఫ్యాన్, అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులు ఎవరూ లేరని మీరు గ్రహించే సమయం రాలేదా?’ అని అడిగారు. అబూ సుఫ్యాన్ ఇలా జవాబిచ్చారు, ‘నా తల్లిదండ్రులు మీ కోసం బలి అర్పించబడుదురు గాకా!. మీరు బంధుత్వాలను కాపాడుకోవడంలో అత్యంత సహనం గలవారు, అత్యంత గొప్పవారు మరియు దయగలవారు. వాస్తవానికి, అల్లాహ్ తప్ప మరే దేవుడైన ఉండి ఉంటే, అతను ఖచ్చితంగా మాకు సహాయం చేసేవాడని నేను అర్థం చేసుకున్నాను.’“అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, ‘ఓ అబూ సుఫ్యాన్, నేను అల్లాహ్ ప్రవక్తను అని మీరు గుర్తించే సమయం రాలేదా?’ అని అడిగారు. అందుకు అబూ సుఫ్యాన్ ఇలా జవాబిచ్చారు, ‘నా తల్లిదండ్రులు మీ కోసం బలి అర్పించబడుదురు గాకా! ఈ విషయంలో నా మనసులో ఇంకా కొన్ని సందేహాలు ఉన్నాయి.’“అబూ సుఫ్యాన్ సంకోచించినప్పటికీ, – ముస్లిం సైన్యం యొక్క బలాన్ని అంచనా వేయడానికి

మక్కా నుండి అతనితో పాటు వచ్చిన అతని ఇద్దరు సహచరులలో ఒకరైన హకీమ్ బిన్ హిజామ్ ఇస్లాంను స్వీకరించారు.

ఆ తర్వాత త్వరలోనే, అబూ సుఫ్యాన్ కూడా ఇస్లాం మతంలోకి ప్రవేశించారు, కాని మక్కా విజయం తర్వాతే అతని హృదయం పూర్తిగా ఇస్లాం వైపు మొగ్గు చూపినట్లు కనిపిస్తోంది."ఇస్లాంను అంగీకరించిన తరువాత, హకీమ్ బిన్ హిజామ్, "ఓ అల్లాహ్ ప్రవక్తా!, ఈ సైన్యాన్ని మీరు మీ స్వంత ప్రజలను నాశనం చేయడానికి తీసుకువచ్చారా?' అని అడిగాడు. అందుకు దైవ ప్రవక్త (స) ఇలా జవాబిచ్చారు, 'వారు అన్యాయం చేశారు. వారు పాపం చేశారు. మీరు హుదైబియా వద్ద కుదిరిన ఒప్పందాన్ని ఉల్లంఘించారు మరియు ఖుజా తెగపై అన్యాయమైన యుద్ధం చేశారు. అల్లాహ్ స్వయంగా పవిత్రమైనదిగా ప్రకటించిన స్థలం యొక్క పవిత్రతను మీరు ఉల్లంఘిస్తూ అచట యుద్ధం చేశారు.' అప్పుడు హకీం ఇలా అన్నాడు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా!, నిజంగా, మీ ప్రజలు మీరు చెప్పినట్లుగానే చేసారు. అయితే, మక్కాపై దాడి చేయడం కంటే, హవాజిన్ తెగపై దాడి చేయడం సముచితం కాదా?' దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా స్పందించారు, 'ఆ తెగ కూడా తప్పు చేసింది. కానీ నేను అల్లాహ్‌పై నమ్మకం ఉంచుతాను, అతను మక్కా విజయాన్ని, ఇస్లాం విజయాన్ని మరియు హవాజిన్‌పై విజయాన్ని – నా చేతి ద్వారా ప్రసాదిస్తాడు.' "ఆ తరువాత, అబూ సుఫ్యాన్ 'మక్కా ప్రజలు ఆయుధాలు చేపట్టకపోతే, వారికి భద్రత లభిస్తుందా?' అని అడిగాడు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, 'అవును. తన ఇంటి తలుపు మూసుకునే వ్యక్తికి శాంతి లభిస్తుంది.' అని సమాధానం ఇచ్చారు. "అప్పుడు హజ్రత్ అబ్బాస్ రజి ఇలా అన్నారు, 'ఓ అల్లాహ్ ప్రవక్తా!, అబూ సుఫ్యాన్ గర్విష్ఠుడు. తన గౌరవానికి కొంత ప్రత్యేకత ఇవ్వాలని అతను కోరుకుంటున్నాడు.' అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దయతో ఇలా ప్రకటించారు, "చాలా బాగుంది. అబూ సుఫ్యాన్ ఇంట్లోకి ప్రవేశించేవారికి కూడా శాంతి లభిస్తుంది. పవిత్ర కాబాలో ఆశ్రయం పొందేవారికి రక్షణ లభిస్తుంది. ఆయుధాలను పడవేసేవారు సురక్షితంగా ఉంటారు. తన ఇంటి తలుపు మూసివేసి కూర్చునేవారికి కూడా శాంతి లభిస్తుంది. హకీం బిన్ హిజామ్ ఇంట్లో ఆశ్రయం పొందేవారికి కూడా శాంతి లభిస్తుంది."' **(దిబాచా తఫ్సీరుల్ ఖురాన్, అన్వర్-ఉల్-ఉలం, వాల్యూమ్. 20, పేజీలు. 338-340)**

ఈ వివరనలన్నియు హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి దిబాచా తఫ్సీరుల్ ఖురాన్‌లో వివరించారు.

దీనికి సంబంధించి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం కాలంలో, అబూ సుఫ్యాన్ అనే బలహీనమైన హృదయం మరియు పరిమిత అంతర్దృష్టి కలిగిన వ్యక్తి ఉండేవాడు. మక్కాపై విజయం సాధించిన తర్వాత, ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అతనితో ఇది మానవుని కల్పితం కాదని నీకు ఇంకా అర్థం కాలేదా?, ఇప్పటికి నీకు తెలియలేదా? అడిగారు. అందుకు అతడు " నీ దేవుడు సత్యవంతుడని నాకు అర్థమైనది. ఒకవేళ ఈ విగ్రహాలకు ఏమైన శక్తులు ఉన్నచో ఇవి తప్పకుండా నేడు మాకు సహాయం చేసేవి" అని సమాధానం ఇచ్చాడు. అప్పుడు నీవు నా ప్రవక్తుత్వంను విశ్వసించుతున్నావా? అని ప్రశ్నించగా, ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని ప్రశ్నించగా, అతడు సందిగ్ధతను వ్యక్తపరిచాడు. అతనికి దైవత్వం అర్థమైనది కాని ప్రవక్తుత్వం అర్థం కాలేదు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. కొంత మంది ఇలాగే ఉంటారు. వారికి అవగాహన తక్కువగా ఉంటుంది. నిజానికి దైవత్వపు నిదర్శనమే ప్రవక్తుత్వపు నిదర్శనం. కాని అబూ సుఫ్యాన్ వాటిని వేరువేరుగా భావించసాగాడు. అతడు దైవత్వంను, ప్రవక్తుత్వంను వేరుచేశాడు. హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. అందరు ఒకే స్థాయికి చెందిన వ్యక్తులు ఉండరు. కొందరు ఉన్నతస్థాయిని కల్గినవారు ఉంటారు. అందుకు ఉదా॥ సిద్దీఖే అక్బర్ రజియల్లాహు తాలా అన్హు మరికొందరు మధ్యతరగతి, మరికొందరు అత్యల్ప స్థాయిలకు చెందినవారు ఉంటారు. (మల్ఫుజాత్, వాల్యూమ్. 3, పేజీ. 414, ఎడిషన్ 2022)

ఇబ్న్ ఉఖ్బా ఇలా వివరించారు. అబూ సుఫ్యాన్ మరియు హకీం బిన్ హిజామ్ తిరిగి వెళ్ళుచుండగా, హజ్రత్ అబ్బాస్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఇలా అన్నారు, "ఓ అల్లాహ్ ప్రవక్తా!, అబూ సుఫ్యాన్ ఇస్లాంను అంగీకరించు విషయంలో నాకు సందిగ్ధత ఉంది" హజ్రత్ అబ్బాస్ రజి ఇలా అన్నారు. అతనిని వెనుకకు పిలిపించండి. అతడు ఇస్లాం గురించి లోతైన అవగాహన పొందేవరకు మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఉన్నటు వంటి అల్లాహ్ సైన్యాలను చూసేవరకు ఆపండి. ఇబ్న్ అబీ షైబా ఇలా తెలిపారు. అబూ సుఫ్యాన్ బయలుదేరబోతున్నప్పుడు, హజ్రత్ అబూ బకర్ రజి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా విన్నవించారు. "ఓ అల్లాహ్ ప్రవక్తా! ఒకవేళ మీరు అబూసుఫ్యాన్ విషయంలో అనుమతించినచో మేము అతనిని మార్గమధ్యలో ఆపుతాము. ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా తెలిపారు. అబూ సుఫ్యాన్ తిరిగి వెళ్ళుచున్నప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్బాస్ రజి తో, "లోతట్టు ప్రాంతపు మార్గం వద్ద అబూ సుఫ్యాన్‌ను ఆపండి" అని చెప్పారు. అందువలన హజ్రత్ అబ్బాస్ రజి అతన్ని అక్కడ ఆపారు. అందుకు అబూ సుఫ్యాన్ ఇలా అన్నాడు, "ఓ బాను హాషిం! నువ్వు నన్ను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నావా?" హజ్రత్ అబ్బాస్ రజి ఇలా అన్నాడు, "ప్రవక్తలు మోసం చేయరు." మరొక కథనం ప్రకారం, ఆయన ఇలా అన్నాడు, "మేము ఖచ్చితంగా మోసగాళ్ళం కాదు. ఉదయం వరకు ఇక్కడే ఉండండి, మీరు అల్లాహ్ సైన్యాన్ని చూడవచ్చు మరియు విగ్రహారాధకుల కోసం సిద్ధం చేయబడిన వాటిని చూడవచ్చు." కాబట్టి హజ్రత్ అబ్బాస్ రజి అబూ సుఫ్యాన్‌ను తెల్లవారుజాము వరకు ఆ ఇరుకైన లోయలో ఉంచారు. **(సుబుల్ అల్-హుదా, వాల్యూమ్. 5, దారుల్-కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ. 218)**

వివిధ తెగలకు చెందిన బృందాలు ఒక్కొక్కటిగా అబూ సుఫ్యాన్‌ను ముందు నుండి బయలు దేరడం ప్రారంభించాయి. మొదటి బృందాన్ని చూసిన తర్వాత, అబూ సుఫ్యాన్, "ఓ అబ్బాస్, ఈ వ్యక్తులు ఎవరు?" అని అడిగాడు, హజ్రత్ అబ్బాస్ రజి "వీరు ఘిఫార్ తెగకు చెందినవారు" అని బదులిచ్చారు. అబూ సుఫ్యాన్, "నాకు ఘిఫార్‌తో సంబంధం ఏమిటి?" అని వ్యాఖ్యానించాడు. అప్పుడు జుహైనహ్ ప్రజలు వచ్చారు మరియు అతను అదే వ్యాఖ్య చేశాడు. తరువాత సాద్ బిన్ హుజైమ్ తెగ దాటింది, దానికి అతను మళ్ళీ ఇలా అన్నాడు, "నాకు వారితో ఏమి సంబంధం ఉంది?" తరువాత సులైమ్ ప్రజలు వచ్చారు, మరియు అతను మళ్ళీ తన ఉదాసీనతను పునరావృతం చేశాడు. అయితే, అబూ సుఫ్యాన్ ఇంతకు ముందు ఎప్పుడూ చూడని ఒక సమూహం అతని వద్దకు వచ్చింది. అతను ఇలా అడిగాడు, "వీరు ఎవరు?" హజ్రత్ అబ్బాస్ రజి, "వీరు అన్సార్లు. వారి నాయకుడు హజ్రత్ సాద్ బిన్ ఉబాదా, మరియు అతను జెండాను పట్టుకున్నాడు." గొప్ప ఉత్సాహంతో, హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజి ఇలా అన్నాడు, "ఓ అబూ సుఫ్యాన్! ఈ రోజు యుద్ధ దినం. ఈ రోజు కాబా పవిత్రత ఇక ఉండదు." ఇది విన్న అబూ సుఫ్యాన్ హజ్రత్ అబ్బాస్ రజి వైపు తిరిగి, "అబ్బాస్, ఒకవేళ మాకు పోరాడటానికి అవకాశం ఉంటే, ఇది ఎంత వినాశకరమైన రోజు అవుతుంది. " మరో మాటలో చెప్పాలంటే, వారు ప్రతిఘటించే స్థితిలో కూడా లేరు. పోరాడితే బాగుండేది. కాని ఇప్పుడు మేము పోరాడలేని స్థితిలో ఉన్నాము. ఆ తరువాత చిన్న సైన్యం వచ్చింది. అది అందరి కంటే చాలా తక్కువగా ఉన్నది. అందులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, మరియు సహచరులు ఉన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జెండా హజ్రత్ జుబైర్ బిన్ అల్-అవామ్ రజి చేతుల్లో ఉంది. **(సహీహ్ -బుఖారీ, కితాబుల్-మఘాజీ, బాబ్ ఐనా రకాజ-న్నబియ్యా (స) అల్రియాతు యౌమ్ అల్-ఫత్, హదీస్ 4280)**

మరో కథనంలో ఇలా గలదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అబూ సుఫ్యాన్ ముందు నుండి వెళ్ళినప్పుడు, అతడు "ఓ అల్లాహ్ ప్రవక్తా! మీరు మీ స్వంత ప్రజలను నాశనం చేయాలని ఆదేశించారా? సాద్ బిన్ ఉబాదా ఏమి

| **అహ్‌దీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
| --- | --- |

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| **అహ్‌దీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
| --- | --- |

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

చెబుతున్నారో మీరు వినలేదా?" అని అడిగారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం, "అతను ఏమి చెప్పాడు?" అని అడిగారు. అబూ సుఫ్యాన్, "అతను ఇలాంటివి ప్రకటిస్తున్నాడు. నేను మీతో మీ ప్రజల గురించి అల్లాహ్ పేరుతో ఇలా వేడుకుంటున్నాను. మీరు అందరికంటే ఎక్కువగా, నీతిలో అత్యంత స్వచ్ఛమైనవారు, అత్యంత కరుణామయులు మరియు బంధుత్వ సంబంధాలను కొనసాగించడంలో ఉత్తములు."

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధానమిచ్చారు, "సఅద్ చెప్పినది తప్పు. ఈ రోజు నిజానికి దయగల రోజు. ఈ రోజు, అల్లాహ్ కాబాకు గౌరవం ఇస్తాడు మరియు ఖురైషులకు నిజమైన గౌరవాన్ని ప్రసాదిస్తాడు."

ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా పేర్కొన్నాడు. హజ్రత్ సఅద్ పలికిన మాటలను ముహాజిరీన్లలో ఒకరు విన్నారు. ఇబ్నే హష్షామ్ ఈ విషయాన్ని ప్రస్తావించుతూ ఆ మాటలను విన్నది హజ్రత్ ఉమర్ రజి అని పేర్కొన్నాడు. వారు ఇలా విన్నవించుకున్నారు. "ఓ అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం! మనం ఇంకా సురక్షితంగా లేమా?. బహుశా సఅద్ ఖురైషులపై దాడి చేయవచ్చు." మరొక కథనంలో, ఈ ఆందోళనను హజ్రత్ అబ్దుర్ రెహ్మాన్ బిన్ ఔఫ్ రజి మరియు హజ్రత్ ఉస్మాన్ రజిలు వ్యక్తం చేశారని పేర్కొనడం జరిగింది. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ రజికు సందేశం పంపి అతని నుండి జెండాను తీసుకొని, దానిని అతని కుమారుడు హజ్రత్ ఖైస్ రజికు ఇచ్చారు.

**(సుబులుల్-హుదా, వాల్యూమ్. 5, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరూట్, పేజీలు 221-222)**

హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి కూడా ఈ సంఘటనను గురించి వివిధ చారిత్రక ఆధారాల ఆధారంగా ఇలా పేర్కొన్నారు: "ఈ సైన్యం అబూ సుఫ్యాన్ ముందు నుండి వెళుతుండగా, అన్సార్‌ల కమాండర్ హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజి అతన్ని చూసి ఇలా అన్నాడు. 'ఈ రోజు, అల్లాహ్ మమ్మ ఖడ్గపు బలంతో మక్కాలోకి ప్రవేశించడాన్ని చట్టబద్ధం చేశాడు! ఈ రోజు, ఖురైష్ తెగ పూర్తిగా అవమానించబడుతుంది!' దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబూ సుఫ్యాన్ ముందు నుండి వెళ్ళుతున్నప్పుడు, అతడు ఇలా అరిచాడు: 'ఓ అల్లాహ్ ప్రవక్త! మీ స్వంత ప్రజలను వధించడానికి మీరు అనుమతి ఇచ్చారా? ఇప్పుడే, అన్సార్ నాయకుడు సాద్ రజి మరియు అతని సహచరులు ఇలా ఇలా అన్నారు. వారు "ఈ రోజు యుద్ధ దినం, కాబా పవిత్రత ఈ రోజు మమ్మ యుద్ధం నుండి ఆపదు. ఈ రోజు మేము ఖురైష్‌లను అవమానించి తీరుతాము" అని బిగ్గరగా ప్రకటించారు. ఓ అల్లాహ్ ప్రవక్త! మీరు మానవాళిలో అందరికంటే అత్యంత భక్తిపరులు, అత్యంత కరుణామయులు మరియు బంధుత్వానికి అత్యంత అంకితభావం కలిగినవారు. ఈ రోజు మీ ప్రజల తప్పులను మీరు క్షమించలేరా?'. "అబూ సుఫ్యాన్ హృదయపూర్వక విజ్ఞప్తి విన్న తర్వాత, ఒకప్పుడు మక్కా వీధుల్లో కనికరం లేకుండా కొట్టబడిన, మరియు తమ ఇళ్ల నుండి తరిమివేయబడిన, తమ ఆస్తులను కోల్పోయిన ముహాజిర్ల మనస్సులో మక్కా ప్రజల విషయంతో కరుణ నిండిపోయింది. కావున వారు ఇలా కూడా అన్నారు: 'ఓ అల్లాహ్ ప్రవక్త! మక్కా ప్రజలు గతంలో మన పట్ల చేసిన దురాగతాల గురించి అన్సార్‌లు విన్నారు. కావున వారు ఈ రోజు ఖురైష్‌లతో ఎలా ప్రతీకారం తీర్చుకుంటారో మాకు అర్థం కావడం లేదు. " "అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, 'అబూ సుఫ్యాన్, సాద్ తప్పు మాట్లాడినాడు. ఈ రోజు దయగల రోజు. ఈ రోజు, అల్లాహ్ ఖురైషులను గౌరవిస్తాడు మరియు కాబాను ఉన్నతపరుస్తాడు." అని అన్నారు. "ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒకరిని హజ్రత్ సఅద్ రజి వద్దకు పంపి, నీ జెండాను నీ కుమారుడైన ఖైస్‌కు అప్పగించుము. అతడు ఈ రోజు అన్సార్లకు సైన్యాధిపతిగా కొనసాగుతాడు అనని ఆదేశించారు. "ఈ విధంగా, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కా ప్రజల మనోభావాలను కాపాడటమే కాకుండా, అన్సార్ల మనోభావాలను కూడా కాపాడారు. అంతేకాకుండా, ఖైస్ రజి పట్ల దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పూర్తి నమ్మకాన్ని కలిగి ఉన్నారు, ఎందుకంటే అతను చాలా గొప్ప స్వభావం గల యువకుడిగా పేరుగాంచాడు. " చరిత్రలో ఇలా లిఖించబడింది. నిజానికి, హజ్రత్ ఖైస్ రజి ఎంతటి గొప్ప స్వభావాన్ని కల్గియున్నాడనగా, వారి మరణ సమయం సమీపిస్తున్న కొద్దీ, వారు అనారోగ్యంతో ఉన్నప్పుడు కొంతమంది వారిని పరామర్శించడానికి వచ్చారు, వారి పరిచయస్తులు కొందరు వారిని సందర్శించడానికి రాలేదు. అందువలన వారు తనకు తెలిసిన కొందరు వ్యక్తులు తనను పరామర్శించుటకు ఎందుకు రాలేదని వారు తన స్నేహితులను అడిగారు. అందుకు వారి స్నేహితులు 'మీరు చాలా మందికి వారి అవసరం సమయంలో అప్పులు ఇచ్చిన ఉదారవాది. నగరంలో చాలా మంది మీకు రుణపడి ఉన్నారు, మరియు మీకు డబ్బు అవసరం కావచ్చు మరియు ఈ సమయంలో మీరు వారి అప్పులు తిరిగి చెల్లించమని అడగవచ్చు అనే భయంతో కొందరు మిమ్మల్ని సందర్శించడానికి రాలేదు.' అని చెప్పారు. "ఇది విన్న హజ్రత్ ఖైస్ రజి 'అయ్యో, నా స్నేహితులు తమకు తాముగా అనవసరంగా ఆందోళన చెందుతున్నారు. కావున మీరు నా తరుపున నగరం అంతటా "ఖైస్‌కు ఎవరైనా ఏమైనా అప్పు ఉంటే – అతని అప్పు క్షమించబడింది!" అని బహిరంగ ప్రకటన వేయించండి అని అన్నారు. "ఈ ప్రకటన తర్వాత చాలా మంది వారిని పరామర్శించడానికి వచ్చారు. దానితో వారి ఇంటి మెట్లు కూడా కూలిపోయాయి." **(దిబాచా తఫ్సీరుల్ ఖురాన్, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 20, పేజీలు. 342-343)**

ఇబ్నే అబీ షైయిబా ఇలా ఉల్లేఖించాడు. హజ్రత్ అబ్బాస్ రజి ఇలా విన్నవించుకున్నారు. "ఓ అల్లాహ్ ప్రవక్త!, మీరు అనుమతిస్తే, నేను మక్కా ప్రజల వద్దకు వెళ్లి వారిని ఇస్లాం వైపు ఆహ్వానించాలనుకుంటున్నాను మరియు మీరు వారికి భద్రత కల్పించాలని ఆశిస్తున్నాను." అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి అనుమతి ఇచ్చారు. ఆ విధంగా, హజ్రత్ అబ్బాస్ రజి షహబా అని పిలువబడే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్లటి కంచర గాడిదపై ఎక్కి మక్కా వైపు బయలుదేరారు. వారు మక్కానగరంలోకి ప్రవేశించిన తర్వాత, ఇలా ప్రకటించారు. "ఓ మక్కా ప్రజలారా! ఇస్లాంను స్వీకరించండి, మీకు మోక్షం లభిస్తుంది. మీ ఇంటి గుమ్మం వద్దకు ఒక బలమైన సైన్యం వచ్చింది మరియు దానిని తట్టుకునే శక్తి మీకు లేదు." (సుబుల్ అల్-హుదా, వాల్యూమ్. 5, దారుల్‌కుతుబుల్ ఇల్మియత్ బీరూట్)

హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు: "ముస్లిం సైన్యం అటుగా వెళ్ళినప్పుడు (అబూ సుఫ్యాన్ దానిని గమనిస్తున్నట్లు ప్రస్తావించబడింది) హజ్రత్ అబ్బాస్ రజి అబూ సుఫ్యాన్ వైపు తిరిగి, 'ఇప్పుడు త్వరగా మక్కాకు వెళ్లండి. అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చారని, వారు తన ప్రజలకు ఈ విధంగా భద్రత కల్పించారని ప్రజలకు తెలియజేయండి.' "మక్కా ప్రజలకు మోక్షానికి మార్గం దొరికిందని అంతర్గతంగా సంతోషించిన అబూ సుఫ్యాన్ ముందుకు ప్రయాణించాడు. అయితే, అతను నగరానికి చేరుకున్నప్పుడు, అతని భార్య హింద్ అతన్ని కలుసుకుంది, ఆమె ఇస్లాం ప్రారంభం నుండి ముస్లింలపై ద్వేషాన్ని మరియు శత్రుత్వాన్ని రేకెత్తించే వారిలో ఉంది. అవిశ్వాసియైనప్పటికీ, ఆమె నిజానికి ధైర్యవంతురాలైన మహిళ."ఆమె ముందుకు కదిలి, తన భర్త గడ్డం పట్టుకుని, మక్కా ప్రజలను ఇలా పిలవడం ప్రారంభించింది: 'బయటకు వచ్చి ఈ మూర్ఖపు వృద్ధుడిని చంపండి! మీ జీవితాల గౌరవం కోసం మరియు మీ నగరం యొక్క గౌరవం కోసం పోరాడి చనిపోవాలని మిమ్మల్ని కోరే బదులు, అతను భద్రత ప్రకటించడానికి వచ్చాడు.'"ఆమె ప్రవర్తనను చూసిన అబూ సుఫ్యాన్, 'మూర్ఖురాలా! ఇలాంటి చర్చకు ఇది సమయం కాదు. వెళ్లి మీ ఇంటిలో దాక్కుని ఉండండి." "అరేబియా ప్రజలందరూ ఎదిరించలేని సైన్యాన్ని నేను ఇప్పుడే చూశాను." **(దిబాచా తఫ్సిరుల్ ఖురాన్, అన్వారుల్-ఉలుమ్,వాల్యూమ్. 20,పేజీలు. 343-344)**

ముస్లిం సైన్యం మక్కాలోకి ప్రవేశించిన సంఘటన కూడా నమోదు చేయబడింది. సహీ-బుఖారీలో, హజ్రత్ 'ఉర్వా రజి ఇలా ఉల్లేఖించారు. " ప్రవక్త

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "** **(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

**దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***



హజ్రత్ జుబైర్ రజిను మక్కా ఎగువ భాగం నుండి, ఖదా దిశ నుండి ప్రవేశించమని, హజ్వూన్‌లో తన జెండాను నాటాలని మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చే వరకు ఆ స్థానాన్ని వదిలి వెళ్ళవద్దని ఆదేశించారు. హజున్ అనేది ముహస్సాబ్ లోయ దిశలో ఉన్న ఒక పర్వతం, ఇది కాబా నుండి ఒకటిన్నర మైలు దూరంలో ఉంది.

హజ్రత్ ఖలీద్ బిన్ వలీద్ రజిను సైన్యం యొక్క కుడి పార్శ్వంపై నియమించారు మరియు వారి విభాగంలో అస్లాం, సులైమ్, గిఫార్, ముజైనా మరియు జుహైనా తెగలు ఉన్నాయి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దిగువ వైపు లీత్ నుండి మక్కాలోకి ప్రవేశించమని వారిని ఆదేశించారు. మరియు సమీపంలోని ఇళ్ల దగ్గర తన జెండాను నాటమని ఆదేశించారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం హజ్రత్ అబూ ఉబైదా బిన్ జర్రాహ్ రజిను పదాతి దళానికి కమాండర్‌గా నియమించారు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన సైన్యాధిపతులను యుద్ధం చేయకుండా ఉండాలని మరియు ఎవరైనా వారిపై పోరాటం ప్రారంభిస్తే మాత్రమే యుద్ధంలో పాల్గొనాలని ఖచ్చితమైన ఆదేశాలను జారి చేశారు. సఫ్వాన్, ఇక్రిమా మరియు సుహైల్ ప్రజలను ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో పోరాడమని పిలిచారని ఇబ్న్ ఇషాక్ నమోదు చేశారు. వారు మక్కాలోని మినాకు వెళ్లే మార్గంలో ఉన్న ప్రసిద్ధ పర్వతం అయిన ఖందమా వద్ద ప్రజలను సమీకరించారు. ఖురైష్, బాను బకర్ మరియు హుజైల్ తెగల ప్రజలు వారితో చేరారు. వారందరూ ఆయుధాలు ధరించి యుద్ధానికి సిద్ధంగా ఉన్నారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సైనిక బలంతో మక్కాలోకి ప్రవేశించలేరని వారు అల్లాహ్‌పై ప్రమాణం చేస్తున్నారు.

బను దిల్ (అంటే, బాను బకర్) నుండి జమాష్ బిన్ ఖైస్ అనే వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రాక గురించి విన్న తర్వాత, తన ఆయుధాలను సిద్ధం చేసుకోవడం ప్రారంభించాడు. అతని భార్య అతనిని అడిగింది, "మీరు దేనికి సిద్ధమవుతున్నారు?" అతను, "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అతని సహచరుల కోసం" అని సమాధానం ఇచ్చాడు. ఆ స్త్రీ ఇలా అంది, "దేవుని ప్రమాణం!, ఈ రోజు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి సహచరులను ఎవరూ ఎదుర్కోలేరు." ఆమె తెలివైన స్త్రీ. జమాష్ బిన్ ఖైస్ ఎంతో అహంకారంతో మరియు ఎగతాళిగా, "వారిలో ఒకరిని మీకు సేవలో సమర్పించాలని నేను ఆశిస్తున్నాను (అంటే అతను ఒక ముస్లింను పట్టుకుని బానిసగా తిరిగి తీసుకువస్తాడు). మీకు సేవ చేయడానికి మీకు ఎవరైనా అవసరం, కాబట్టి నేను మీ కోసం ఒక బానిసను తీసుకువస్తాను." ఆ స్త్రీ ఇలా అంది, "నీకు నాశనం కూడుకున్నది. అలా చేయకు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పోరాడకు. దేవుని ప్రమాణం!, మీ నిర్ణయం సరైనది కాదు. మీరు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి సహచరులను చూసినట్లయితే ఎంత బాగుండునో. జమాష్, ఇలా అన్నాడు. నీవు త్వరలో చూస్తావు. ఆ తరువాత అతను సఫ్వాన్, ఇక్రిమా మరియు సుహైల్‌తో ఖండమాకు వెళ్ళాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిన విధంగా ఆ దిశ నుండి హజ్రత్ ఖలీద్ బిన్ వాలిద్ రజి ప్రవేశించినప్పుడు, వారు రజి తన మార్గాన్ని అడ్డుకునేందుకు వచ్చిన ఒక సమూహాన్ని చూశాడు. ఆ సమూహం వారి రజిపై తమ ఆయుధాలను పైకి లేపి, "మీరు బలవంతంగా ఇక్కడికి ప్రవేశించలేరు" అని చెబుతూ వారిపై బాణాల వర్షం కురిపించాడు. హజ్రత్ ఖలీద్ రజి తన సహచరులను పిలిచాడు, వారికి మరియు విగ్రహారాధకులకు మధ్య యుద్ధం జరిగింది. బను బకర్ నుండి ఇరవై మంది సభ్యులు మరియు హుజైల్ నుండి ముగ్గురు లేదా నలుగురు సభ్యులు చంపబడ్డారు. ఇబ్న్ ఇషాక్ ప్రకారం, పన్నెండు లేదా పదమూడు విగ్రహారాధకులు చంపబడ్డారు. వారు తీవ్రంగా ఓడిపోయారు మరియు అన్ని దిశలలో చెల్లాచెదురుగా ఉన్నారు. ఒక సమూహం పర్వతాలపైకి ఎక్కింది. గతంలో తన భార్యతో అహంకారంగా మాట్లాడిన జమాష్ బిన్ ఖైస్ అక్కడి నుండి పారిపోయి ఇంటికి తిరిగి వచ్చి, తన భార్యతో, "తలుపు మూయండి!" అని అన్నాడు. అతని భార్య, "ఇప్పుడు మీ ధైర్యమైన వాదనలు ఎక్కడ ఉన్నాయి? కొద్దిసేపటి క్రితం, మీరు బానిసను తీసుకువస్తానని అన్నారు కదా!" అని అడిగింది. అతను క్షమాపణ చెప్పే స్వరంలో సమాధానం ఇచ్చి, కొన్ని కవితా పద్యాలను పఠించాడు, దాని అర్థం: "ఖందామా యుద్ధాన్ని నీవు చూసి ఉంటే - సఫ్వాన్ కూడా పారిపోయాడు. ఇక్రిమా కూడా పారిపోయాడు. వారందరినీ ఖడ్గాలు ఎదుర్కొన్నాయి. ఖడ్గాలు ప్రతి మణికట్టును మరియు ప్రతి పుర్రెను తాకాయి మరియు యుద్ధ ఘర్షణ శబ్దం తప్ప మరేమీ వినబడలేదు. మా వెనుక, శత్రువుల గర్జనలు మరియు వారి ఛాతీ నుండి కోపం పేలుతున్న శబ్దాలు వినిపించాయి. కాబట్టి, దయచేసి నీ నాలుకతో నిందించే చిన్న మాట కూడా పలకకుము.


హజ్రత్ ఖలీద్ రజి అశ్విక దళం కు చెందిన ఇద్దరు వ్యక్తులు హజ్రత్ జుబైష్ బిన్ అషర్ రజి మరియు హజ్రత్ కుర్జ్ బిన్ జాబిర్ ఫిహిరి రజిఅనే సైనికులు హతమైనట్లు బుఖారీలో నమోదు చేయబడింది. **(సాహి-బుఖారీ, కితాబ్ అల్-మగ్జాయ్, బాబ్ ఐనా రకాజా అల్-నబియ్యున్ అల్-రయా యౌమ్ అల్-ఫాత్, హదీత్ 4280)( సుబుల్ అల్-హుదా, వాల్యూం. 5, దారుల్-కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజ 227-228)(సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 9, పేజ 149-150 దారుస్సలాం)(షరఅ జర్కాని, సంపుటి 3, పేజ 416, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ )( ఫతహుల్ బారి సంపుటి 8, పేజ 13, ఖదీమి కుతుబ్ ఖాఆనా ఆరామ్ భాగ్ కరాచి)((ఫ్రాంగ్ సీరత్ సపుంటి 16, పేజ 100,116 జవార్ అకాడమీ)**

మక్కా ప్రజలకు క్షమాభిక్ష ప్రకటన గురించి ఇలా లిఖించబడింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అబూ సుఫ్యాన్ మరియు హకీమ్‌లకు అభయాన్ని ఇచ్చారు. మరియు ఇలా ఆదేశించారు. "వెళ్లి మక్కాలో ఆయుధాలు వదిలిపెట్టే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉంటారని, తమ సొంత ఇంట్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉంటారని, కాబా ప్రాంగణంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉంటారని, అబూ సుఫ్యాన్ ఇంట్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉంటారని, హకీం బిన్ హిజామ్ ఇంట్లోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ కూడా సురక్షితంగా ఉంటారని." ప్రకటించుము.

మక్కా ప్రజలకు అభయాన్ని పొందుతున్న సమయంలో, దైవ ప్రవక్త తన విశ్వాసపాత్రులైన మిత్రులను మరియు విశ్వాసపాత్రులైన సహచరులను మరచి పోలేదు. దైవ ప్రవక్త ఖచ్చితంగా కొన్ని సంవత్సరాల క్రితం మక్కా వీధుల్లో వారిపై జరిగిన అణచివేత మరియు క్రూరత్వాన్ని గుర్తుచేసుకుంటూ ఉండాలి. తాళ్లతో కట్టి, ఈ రాతి వీధుల గుండా లాగబడే ఆ బిలాల్ రజి ఇప్పుడు విజయవంతమైన సైన్యంలో భాగమయ్యాడు. అతని హృదయంలో మరియు మనస్సులో, ఆ హింస యొక్క దృశ్యాలు తాజాగా మేల్కొని ఉండాలి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అందుకు ప్రతీకారం తీర్చుకోవడం అవసరమని భావించారు - మరియు ప్రవక్త (స) అట్టి ప్రతీకారం తీర్చుకున్న విధానం ఎంతో అందంగా ఉంది. హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి దీనిని ఈ క్రింది విధంగా వివరిస్తున్నారు: "ఆ తరువాత, అబిస్సినియన్ బానిస బిలాల్ సోదరుడిగా ప్రకటించిన అబూ రువైహ్ గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా అన్నారు: 'మేము ఇప్పుడు మా జెండాను అబూ రువైహ్‌కు ఇస్తున్నాము. అబూ రువైహ్ జెండా కింద నిలబడే ఎవరికైనా ఎటువంటి హాని జరగదు.' మరియు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బిలాల్‌తో కలిసి నడుస్తూ ఇలా ప్రకటించమని ఆదేశించారు: 'అబూ రువైహ్ పతాకం కిందకు వచ్చేవారికి రక్షణ లభిస్తుంది'.

"ఈ ఆజ్ఞలో ఎంతటి సూక్ష్మమైన మరియు అందమైన జ్ఞానం దాగి ఉంది. మక్కా ప్రజలు బిలాల్ పాదాలకు తాళ్లు కట్టి వీధుల గుండా లాగేవారు. మక్కా వీధులు మరియు మైదానాలు బిలాల్ రజికు భద్రతా స్థలాలు కావు - బదులుగా, అవి హింస, అవమానం మరియు ఎగతాళి ప్రదేశాలు. ఆ రోజు బిలాల్ హృదయం ప్రతీకారం తీర్చుకోవాలనే ఆలోచన వైపు పదే పదే మొగ్గు చూపుతుందని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం భావించి ఉండాలి. ఈ నమ్మకమైన సహచరుడి కోసం ప్రతీకారం తీర్చుకోవడం కూడా ముఖ్యమైనది - కానీ అది ఇస్లాం గౌరవానికి తగిన ప్రతీకారం తీర్చుకునే రూపంగా ఉండాలి. "కాబట్టి, దైవ ప్రవక్త తన శత్రువుల

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

తలలను ఖడ్గంతో నరికివేయడం ద్వారా బిలాల్ రజి అసలు ప్రతీకారం తీర్చుకోలేదు. బదులుగా, అతను బిలాల్ రజి సోదరుడు పట్టుకోవడానికి ఒక పెద్ద జెండాను ఇచ్చి, బిలాల్ రజిను వెళ్లి బహిరంగ ప్రకటన చేయమని ఆదేశించాడు: 'నా సోదరుడి జెండా కిందికి ఎవరు వచ్చి నిలబడతారో వారికి శాంతి లభిస్తుంది.'"ఇది ఎంత అద్భుతమైన ప్రతీకారం. ఇది ఎంత గొప్ప మరియు అందమైన న్యాయం. 'ఓ మక్కా ప్రజలారా! వచ్చి నా సోదరుడి జెండా కింద నిలబడండి – మీకు రక్షణ లభిస్తుంది' అని బిలాల్ రజి బిగ్గరగా ప్రకటించినప్పుడు, వారి స్వంత హృదయం ప్రతీకార భావాల నుండి క్రమంగా ఖాళీ చేయబడి ఉండాలి. మరియు దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన కోసం రూపొందించిన ప్రతీకారం కంటే ఏ ప్రతీకారం అద్భుతంగా లేదా ఇంత గొప్పగా ఉండదని అతను మనస్ఫూర్తిగా భావించి ఉండాలి." **(దిబాచా తఫ్సీరుల్ ఖురాన్, అన్వర్-ఉల్-ఉలూమ్, వాల్యూమ్. 20, పేజీలు. 340-341)**

మరొక సందర్భంలో, హజ్రత్ ముస్లెహ్-ఎ-మౌవూద్ రజి దీనిని ఈ క్రింది విధంగా ప్రస్తావించారు:

ఈ సంఘటనలో అత్యంత ముఖ్యమైన విషయం బిలాల్ రజి జెండా. ప్రవక్త (స) బిలాల్ రజి కోసం ఒక జెండాను తయారు చేసి, 'బిలాల్ జెండా కింద ఎవరు నిలబడినా (ఇది అతని సోదరుడి జెండాను సూచిస్తుంది) వారికి రక్షణ కల్పించబడుతుంది' అని అన్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం నాయకుడిగా ఉన్నప్పటికీ, తమ కోసం ఎటువంటి జెండాను ఏర్పాటు చేసుకోలేదు. ఆ తర్వాత, అబూ బకర్ త్యాగాలు చేశారు, అయినప్పటికీ వారి రజి కోసం ఎటువంటి జెండాను ఏర్పాటు చేయలేదు ఆ తర్వాత ముస్లిం నాయకుడు హజ్రత్ ఉమర్ రజి, అయినప్పటికీ హజ్రత్ ఉమర్ రజి కోసం ఎటువంటి జెండాను ఏర్పాటు చేయలేదు. అతని తర్వాత ప్రసిద్ధి చెందిన ఉస్మాన్ రజి, వారు దై వ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం అల్లుడు కూడా, అయినప్పటికీ ఉస్మాన్ రజి కోసం కూడా ఎటువంటి జెండాను ఏర్పాటు చేయలేదు ఆ తర్వాత అలీ రజి . వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం సోదరులలో ఒకరు మరియు అల్లుడు, అయినప్పటికీ అలీ రజి కోసం ఎటువంటి జెండాను ఏర్పాటు చేయలేదు. తరువాత అబ్దుర్ రెహమాన్ బిన్ ఔఫ్ రజి ఉన్నారు, ఆయన గురించి ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తాను బ్రతికి ఉన్నంత కాలం ముస్లిం దేశంలో ఎటువంటి విభేదాలు ఉండవని చెప్పారు. అయినప్పటికీ అబ్దుర్ రెహమాన్ రజి కోసం ఎటువంటి జెండాను ఏర్పాటు చేయలేదు. తరువాత అబ్బాస్ రజి ఉన్నారు, వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం పిన్నాన్న.కొన్ని సందర్భాలలో వారు గర్వముగా వ్యవహరించిన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం కలత చెందేవారు కాదు. అయినప్పటికీ, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం వారి కోసం ఏ జెండాను తయారు చేయలేదు. ఆ తరువాత అక్కడ గొప్ప అధిపతులు మరియు ప్రముఖ వ్యక్తులు కూడా ఉన్నారు. ఒక అధిపతుని కుమారుడు మరియు స్వయంగా చాలా ప్రసిద్ధ వ్యక్తి అయిన ఖలీద్ బిన్ వాలిద్ రజి కూడా అక్కడ ఉన్నారు. అమర్ బిన్ ఆస్ రజి కూడా ఒక అధిపతుని కుమారుడు, మరియు గొప్ప అధిపతుల కుమారులు ఉన్నారు, అయినప్పటికీ వారిలో ఎవరికీ జెండా తయారు చేయబడలేదు. "తయారు చేయబడిన జెండా బిలాల్ రజి కోసం. ఎందుకు? వారి కోసం జెండా ఎందుకు తయారు చేయబడింది? కారణం ఏమిటంటే, పవిత్ర కాబాపై దాడి చేయబోతున్నప్పుడు, దాడి చేయబోయే వారు తన బంధువులని అబూ బకర్ రజి చూసి, 'ఓ అల్లాహ్ ప్రవక్త! , మీరు మీ సోదరులను చంపుతారా?' అని అడిగాడు. వారు అణచివేత గురించి మరచిపోయి వారిని తన సోదరులుగా గుర్తించాడు. ఉమర్ రజి కూడా, 'ఓ అల్లాహ్ ప్రవక్త! ఈ అవిశ్వాసులను చంపండి' అని చెప్పేవాడు, కానీ దైవ ప్రవక్త వారిని క్షమించినప్పుడు, వారు రజి తనలో తాను 'మా సోదరులు క్షమించబడటం మంచిది' అని అనుకున్నారు. ఉస్మాన్ రజి మరియు అలీ రజి కూడా, 'మా సోదరులు క్షమించబడ్డారు. కాబట్టి వారు మాకు కష్టాలు కలిగిస్తే ఏమైంది?' అని కూడా అనుకుని ఉండాలి. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వయంగా అవిశ్వాసులను క్షమించినప్పుడు ప్రవక్త (స) కూడా, 'ఈ వ్యక్తులలో నా పిన్నాన్నలు, నా సోదరులు, నా అల్లుళ్ళు, నా బంధువులు మరియు సన్నిహితులు ఉన్నారు. నేను వారిని క్షమించడం మంచి విషయం, ఎందుకంటే నా స్వంత బంధువులు తప్పించబడ్డారు.'అని ఆలోచించి ఉండవచ్చును. కాని "మక్కాలో బంధువులు లేని, మక్కాలో అధికారం లేని, మక్కాలో స్నేహితుడు లేని ఒకే ఒక్క వ్యక్తి ఉన్నాడు. అతను నిస్సహాయంగా ఉన్నప్పుడు, అబూ బకర్ రజి అలీ రజి, ఉస్మాన్ రజి, ఉమర్ రజిలపై కూడ చేయని దౌర్జన్యం అతనిపై చేశారు. ఒక విధముగా చూసినచో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం మీద కూడా అంతటి దౌర్జన్యం జరుగలేదు. బిలాల్ రజిను మండుతున్న, మండుతున్న ఇసుక మీద పడుకోబెట్టేవారు. గమనించండి, మే లేదా జూన్ నెలల్లో మీరు చెప్పులు లేకుండా నడవలేరు (ఇక్కడ మే మరియు జూన్ నెలల్లో అంత వేడిగా ఉండదు, కానీ వేడి దేశాలలో మే మరియు జూన్ నెలల్లో మీరు చెప్పులు లేకుండా నడవలేరు. వేసవి నెలల్లో కూడా ఒకరు అక్కడ చెప్పులు లేకుండా నడవలేరు). అతన్ని మండుతున్న ఇసుక మీద పడుకోబెట్టేవారు, అప్పుడు యువకులకు ధరించడానికి స్పైక్డ్ బూట్లు ఇచ్చేవారు మరియు వారు బిలాల్ రజి ఛాతీపై ఎగిరి గంతులేసేవారు. 'అల్లాహ్ కాకుండా ఇతర దేవుళ్ళు ఉన్నారని పలుకు, అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ (స) అసత్యవంతుడు అని పలుకుము అని చిత్రహింసలకు గురి చేసేవారు. వానే బిలాల్ రజిను కొట్టిన ప్రతిసారి, బిలాల్ రజి తన అబిస్సినియన్ భాషలో 'అల్లాహ్ తప్ప వేరే దేవుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను.' అల్లాహ్ తప్ప వేరే దేవుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. అని పలికేవారు. 'మీరు నాపై ఎన్ని క్రూరత్వాలు చేసినా, దేవుడు ఒక్కడే అని నేను సాక్ష్యమిస్తున్నాను. అలాంటప్పుడు నేను ఇద్దరు ఉన్నారని ఎలా చెప్పగలను? అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన దేవుని ప్రవక్త అని గ్రహించిన తర్వాత, నేను ఆయనను అబద్ధికుడు అని ఎలా ప్రకటించగలను?'అని సమాధానం ఇచ్చేవారు. అందుకు వారు బిలాల్ రజి మరింతగా కొట్టడం ప్రారంభించేవారు. వేసవిలో నెలల తరబడి, ఆయనతో ఇలాగే వ్యవహరించేవారు. అదేవిధంగా, శీతాకాలంలో, వారు ఆయన పాదాలకు తాడు కట్టి, మక్కాలోని రాతి సందుల మీదుగా లాగేవారు. ఆయన చర్మం గాయపడేది. వారు ఆయనను లాగి, 'ముహమ్మద్ (స) అబద్ధీకుడు అని ప్రకటించు. అల్లాహ్ తప్ప వేరే దేవుళ్లు ఉన్నారని ప్రకటించు' అని అనేవారు. అందుకు బిలాల్ రజి ఇలా జవాబిచ్చేవారు. 'అల్లాహ్ తప్ప వేరే దేవుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను. అల్లాహ్ తప్ప వేరే దేవుడు లేడని నేను సాక్ష్యమిస్తున్నాను.' ఇప్పుడు, పదివేల మంది బలమైన ముస్లిం సైన్యం మక్కాలోకి ప్రవేశించడానికి వస్తున్నప్పుడు, బిలాల్ రజి ఇలా అనుకుని ఉండాలి, 'ఈ రోజు నేను ఆ బూట్లకు ప్రతీకారం తీర్చుకుంటాను. ఈ రోజు నేను ఆ దెబ్బలకు ప్రతిఫలం పొందుతాను.' కాని, అబూ సుఫ్యాన్ ఇంట్లోకి ప్రవేశించే వారందరికీ క్షమాపణ లభిస్తుంది, పవిత్ర కాబాలోకి ప్రవేశించే వారందరికీ క్షమాపణ లభిస్తుంది, ఆయుధాలను పక్కన పెట్టే వారందరికీ క్షమాపణ లభిస్తుంది, ఇళ్ల తలుపులు మూసే వారందరికీ క్షమాపణ లభిస్తుంది అని దైవ ప్రవక్త చెప్పినప్పుడు, బిలాల్ రజి తనలో తాను ఇలా అనుకున్నాడు, 'వారు తమ సోదరులందరినీ క్షమిస్తున్నారు మరియు అది మంచిది. కానీ నా ప్రతీకారం ఏలా?' ఆ రోజు, క్షమాపణ వల్ల బాధపడగలిగేది ఒకే ఒక్క వ్యక్తికి మాత్రమే అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం చూశారు. వారు బిలాల్ రజి. ఎందుకంటే ప్రవక్త (స) క్షమించే వ్యక్తులు బిలాల్ సోదరులు కాదు. వారు రజి అనుభవించిన బాధను మరెవరూ భరించలేదు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, 'నేను అతని కోసం ప్రతీకారం తీర్చుకుంటాను, అది నా ప్రవక్త హోదా గౌరవాన్ని కాపాడుతూ బిలాల్ రజికు ఆనందాన్ని కూడా తెస్తుంది.'

"ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు, 'బిలాల్ జెండాను పైకెత్తి, బిలాల్ ఛాతీపై బూట్లు ధరించి నృత్యం చేసిన, అతని పాదాలకు తాడు కట్టి, అతన్ని మండుతున్న ఇసుకపై పడుకోబెట్టిన మక్కా అధిపతులతో, వారు తమ ప్రాణాలను, వారి భార్యల, పిల్లల ప్రాణాలను కాపాడుకోవాలనుకుంటే, బిలాల్ జెండా కింద నిలబడండి' అని చెప్పండి. ప్రపంచం సృష్టించబడినప్పటి నుండి, మనిషికి సామర్థ్యాలు ఇవ్వబడ్డాయి, మరియు మనిషి రక్తం కోసం ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రయత్నించాడు మరియు అలా చేయగల సామర్థ్యం కలిగి ఉన్నాడు కాబట్టి, ఇంత అద్భుతమైన ప్రతీకారం ఎప్పుడూ తీసుకోలేదని నా నమ్మకం.

"కాబా ముందు మైదానంలో బిలాల్ జెండాను నాటినప్పుడు, అతన్ని తొక్కి, 'అల్లాహ్ ప్రవక్త ముహమ్మద్ (స) అబద్ధమని మీరు ప్రకటిస్తారా లేదా అని చెప్పే అదే అరబ్బుల అధిపతులు ఇప్పుడు పరిగెత్తుకుంటూ తమ భార్యలను, పిల్లలను తీసుకోని, వారి ప్రాణాలను కాపాడటానికి బిలాల్ రజి జెండా కిందకు తీసుకవచ్చేవారు. ఆ సమయంలో బిలాల్ రజి హృదయం మరియు ప్రాణం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై అంకితం చేయబడిందో చూడాలి. వారు ఇలా అనుకోని ఉండాలి. 'నేను ఈ అవిశ్వాసుల నుండి ప్రతీకారం తీర్చుకోగలనా లేదా? నాకు తెలియదు. ఇప్పుడు ప్రతీకారం తీర్చుకున్నాను. గతంలో నా ఛాతీని చెప్పులతో తొక్కిన వారికి నా బూట్ల ముందు తల వంచవలసి వచ్చింది.'

"ఈ ప్రతీకారం ప్రవక్త యూసుఫ్ (అ) ప్రతీకారం కంటే గొప్పది, ఎందుకంటే యూసూఫ్ (అ) తన తండ్రి కోసం తన సోదరులను క్షమించాడు. అతను తన తండ్రి

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 10. Thursday, 11 DEC 2025, Issue No - 50

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

కోసం క్షమించాడు, మరియు క్షమించబడినవారు అతని సోదరులు, అయితే అల్లాహ్ ప్రవక్త (స) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం బానిస బూట్ల కారణంగా తన పిన్నాన్నలను మరియు సోదరులను క్షమించారు. యూసుఫ్ (అ) క్షమాపణ దీనితో ఎలా పోల్చవచ్చు?" **(సైర్-ఎ-రుహానీ, అన్వర్-ఉల్-ఉలుమ్, వాల్యూమ్. 24, పేజీలు. 270-273)**

ఒక బలహీన వ్యక్తికి, వారి బాల్యం మరియు యవ్వనం ఖురైష్ నాయకుల బానిసత్వంలో గడిచిపోయాయి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అట్టి బలహీనుల భావాలకు ప్రాధాన్యతనిచ్చి గౌరవించారు, అలాంటి గౌరవం (పేర్కొన్నట్లుగా) మొత్తం ప్రపంచ చరిత్రలో కనిపించదు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఇది మన నాయకుడు మరియు మాస్టారు చూపిన ప్రతీకారం తీర్చుకునే ఉదాహరణ. **అల్లాహుమ్మా సల్లి అలా ముహమ్మదిన్ వ్వ అలా ఆలే ముహమ్మదిన్ వ బారిక్ వసల్లిమ్ ఇన్నక హమీదుమ్మజీద్.**

ఇబ్నే హిష్షామ్ ఇలా లిఖించాడు. మక్కా విజయపు రోజున ముహాజిర్ల నినాదం యా బనీ అబ్దుర్రహ్మాన్‌గా ఉండెను. అనగా "ఓ అబ్దుర్ రెహ్మాన్ కుమారులారా" ఖజరాజ్ యొక్క నినాదం: యా బనీ అబ్దుల్లాహిగా ఉండెను. అనగా "ఓ అబ్దుల్లా కుమారులారా" మరియు ఔస్ యొక్క నినాదం: యా బనీ ఉబైదుల్లాహ్‌గా ఉండెను. అనగా "ఓ ఉబైదుల్లా కుమారులు". **(సీరతున్నబవియ్యతు లి ఇబ్న్ హిషామ్, దారుల్ కుతుబుల్ ఇల్మియా, బీరుట్, పేజీ 742)**

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కదా యొక్క ప్రత్యామ్నాయ పేరు అయిన అజాఖిర్ పర్వత మార్గాన్ని చేరుకున్నప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాపై విజయం సాధించిన రోజున ఈ మార్గం ద్వారా మక్కాలోకి ప్రవేశించారు. ప్రవక్త (స) ఖడ్గాల ఘోష నుండి వచ్చే నిప్పురవ్వలను చూసినప్పుడు, "నేను మిమ్మల్ని పోరాడకుండా నిషేధించలేదా?" అని అన్నారు. ఖలీద్‌ను అడ్డుకున్నారు. అందుకే వారు ఖడ్గాన్ని ఎత్తారు అని విన్నవించుకున్నారు. అనగా ముందుగా శత్రువులఱు దాడి చేశారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ఇలా సమాధానమిచ్చారు: "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నిర్ణయం ఉత్తమమైనది" **(అత్తబ్ఖాతుల్-కుబ్రా, వాల్యూమ్. 2, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బీరూట్ పేజీ. 103)( ఫర్హాంగ్-ఎ-సిరాత్, జావర్ అకాడమీ, పేజీలు. 32 మరియు 242)**

మరో మాటలో చెప్పాలంటే, ఈ రోజు ముస్లింలు మక్కాలోకి ప్రవేశించకుండా ఆపడానికి మీకు శక్తి లేదని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అవిశ్వాసులకు చూపించాలనుకున్నాడు. ఇది సర్వశక్తిమంతుడైన దేవుని మార్పులేని ఆదేశం, దీనిని మార్చలేము. ఇవి మక్కాలోకి ప్రవేశించడానికి సంబంధించిన ప్రారంభ వివరాలు. మిగిలిన వివరాలు తరువాత కొనసాగుతాయి, ఇన్షా-అల్లాహ్.

ఇప్పుడు నేను ఒక మహిళా సభ్యురాలి గురించి ప్రస్తావించాలనుకుంటున్నాను మరియు జుముఅ ప్రార్థనల తర్వాత ఆమె అంత్యక్రియల ప్రార్థనలను నిర్వహించాలనుకుంటున్నాను. ఆమె పేరు అమీనా షహనాజ్ సాహిబా, లాహోర్‌కు చెందిన గౌరవనీయ ఇనాముల్లా సాహిబ్ భార్య, ఆమె ఇటీవల 57 సంవత్సరాల వయసులో మరణించారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. అహ్మదీయత్ తన తండ్రి, గౌరవనీయ ముహమ్మద్ దిన్ సాహిబ్ ద్వారా ఆమె కుటుంబంలోకి ప్రవేశించింది. వారి తండ్రిగారు 1934లో 15 సంవత్సరాల వయసులో ఖాదియన్‌కు వెళ్లి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ స్సాని రజి చేతుల మీదుగా బైఅత్ చేశారు. అల్లాహ్ దయవల్ల, మృతురాలు మూసియా. ఆమె భర్తతో పాటు, ఆమెకు ఒక కుమారుడు మరియు నలుగురు కుమార్తెలు ఉన్నారు. ఆమె కుమారుడు, గౌరవనీయ వాజియుల్లా సాహిబ్, ప్రస్తుతం సెనెగల్‌లో మిషనరీగా సేవ చేస్తున్నారు. సేవా రంగంలో ఉండటం వల్ల, వారు తన తల్లి అంత్యక్రియలు మరియు ఖనన కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు.

ఆమె కుమారుడు, మిషనరీ అయిన వజియుల్లా సాహిబ్ ఇలా వ్రాశారు: "నా తల్లి చాలా భక్తిగల స్త్రీ. ఆమె ప్రార్థనలు, ఉపవాసాలు మరియు పవిత్ర ఖురాన్ పారాయణంలో క్రమం తప్పకుండా పాల్గొనేది. ఆమె ఎల్లప్పుడూ పిల్లల పట్ల సరైన సంరక్షణను చూసుకునేది. ఆమెకు ఖిలాఫత్-ఎ-అహ్మదీయ పట్ల చాలా ప్రేమ ఉండేది. అది సంతోషకరమైన సందర్భమైనా లేదా దుఃఖకరమైన సందర్భమైనా, ఖలీఫాకు వ్రాయమని ఆమె నాకు సలహా ఇచ్చేది. ఆమె ఎల్లప్పుడూ అతిథులను బాగా చూసుకునేది మరియు తన సామర్థ్యానికి మించి వారికి సేవ చేసేది. కొంతమంది పొరుగు వారు వ్యతిరేకతతో శత్రుత్వం కలిగి ఉన్నప్పటికీ, ఆమె తన అహ్మదీయేతర పొరుగు వారితో కూడా ప్రేమపూర్వక సంబంధాన్ని కలిగి ఉండేది. అయితే, ఆమె ఎల్లప్పుడూ పొరుగువారిగా వారి హక్కులను నెరవేరుస్తు ఉండేది."

ఆమె భర్త ఇనాముల్లా సాహిబ్ ఇలా అంటున్నాడు: "మాది అద్భుతమైన సంబంధం. నా జీవితాంతం, జమాత్‌కు సేవ చేయడానికి నాకు ఏ హోదాలో అవకాశం ఇచ్చినా ఆమె నాకు పూర్తిగా మద్దతు ఇచ్చింది. జమాత్ పని కారణంగా, నేను పగలు లేదా రాత్రి బయట ఉండాల్సి వస్తే, ఆమె ఎప్పుడూ ఫిర్యాదు చేయలేదు. ఆమె చాలా ఆతిథ్యం ఇచ్చేది. ఆమె మరణానికి దాదాపు ఒక నెల ముందు, ఆమె జమాత్‌లోని దాదాపు 22 మంది అతిథులకు ఆహారం వండింది. పేదలకు సహాయం అందించడానికి ఆమె ఎప్పుడూ సిద్ధంగా ఉండేది. ఆమె మరణించిన తన కుటుంబ సభ్యుల తరపున కూడా దాన ధర్మాలు చేసేది. పిల్లలకు అత్యంత అద్భుతమైన నైతిక శిక్షణను అందించడానికి ఆమె ఎల్లప్పుడూ ప్రయత్నించింది. ఆమె చాలా సంవత్సరాలు తన ప్రాంతానికి కార్యదర్శి మాల్‌గా పనిచేసింది మరియు ఆమె మరణించే వరకు ఈ హోదాలో సేవ చేసింది."

ఆమె అన్నయ్య ఇలా తెలిపాడు. తన సోదరి అందరి పట్ల ప్రేమగా మరియు దయతో ఉండేది. చిన్నప్పటి నుండి, ఆమె రోజువారీ ఐదు ప్రార్థనలు క్రమం తప్పకుండా చేసేది, తహజ్జుద్ నమాజ్ చేసేది. మరియు ఖిలాఫత్ పట్ల తీవ్రమైన ప్రేమను కలిగి ఉండేది. ఆమె పవిత్ర ఖురాన్‌ను క్రమం తప్పకుండా పఠించేది. ఆమె కుటుంబంలోని పిల్లలు మరియు ఆమె ఇంటికి వచ్చే ఇతర పిల్లలకు కూడా ప్రార్థనలు చేయమని మరియు ఖురాన్ పఠించమని ప్రోత్సహించేవారు.

జమాత్ యేతరులతో కూడా ఆమె మంచి సంబంధాలను కొనసాగించింది. అహ్మదీ కాని పొరుగువారు ఇలా అన్నారు "నాకు ఆమెతో 20 సంవత్సరాల అనుబంధం ఉంది, మరియు ఆమె నన్ను ఒక సోదరిలా చూసుకుంది. నా పిల్లలతో, ఆమె ఒక తల్లిలా ప్రవర్తించింది. నా పిల్లలు కూడా ఆమెను 'అమ్మీ జీ' అని పిలిచేవారు. ఆమె ఎల్లప్పుడూ నాకు అన్ని విషయాలలో ఉత్తమ సలహా ఇచ్చింది." నిజానికి, జమాత్ యేతరులతో కూడా సంబంధాలను కొనసాగించడమే కాకుండా వాటిని విలువైనదిగా భావించే గొప్ప వ్యక్తులు ఉన్నారు.

"ఆమె మరణంతో, మా మజ్లిస్ జమాత్‌లో అత్యంత నిజాయితీగల మరియు అంకితభావం కలిగిన సభ్యురాలిని కోల్పోయాము ' అని రచ్నా టౌన్‌కు చెందిన సదర్ లజ్నా అన్నారు. దాదాపు 20 సంవత్సరాలుగా, ఆమె ఆర్థిక కార్యదర్శిగా పనిచేశారు మరియు ఈ విధిని చాలా నిజాయితీగా నిర్వర్తించారు. ఆమె జమాత్ చొరవలలో చురుకుగా పాల్గొనేది. ఆమె పరిస్థితులు ఎలా ఉన్నా, ఆమె ఎవరినీ ఖాళీ చేతులతో పంపలేదు. మరియు దీనిని చాలా మంది బాలికలు మరియు ఆమె కుమార్తెలు కూడా ప్రస్తావించారు. ఆమె ప్రతి గురువారం స్వచ్ఛంద ఉపవాసం పాటించేది. ఆమె ఇంట్లో ఏదైనా కార్యక్రమం ఏర్పాటు చేయబడినప్పుడల్లా, ఆమె సంతోషంగా దానిని నిర్వహించేది మరియు ఆమె ఆతిథ్యం ఇచ్చేది."

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆమెకు క్షమాపణ మరియు దయను ప్రసాదించుగాక. ముందుగా చెప్పినట్లుగా ఆమె కుమారుడు, ఒక మిషనరీ మరియు సేవా రంగంలో ఉండటం వల్ల, అంత్యక్రియలకు హాజరు కాలేకపోయాడు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతనికి సహనం మరియు ధైర్యాన్ని ప్రసాదించి, ఆమె పిల్లలందరినీ ఆమె ప్రార్థనలకు అర్హులుగా చేయుగాకా!.

**(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ , 18 జులై 2025, పేజీ 2-7)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz